వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
ఆదివారం 14, ఆగస్టు 2022 16 పేజీలు

# రాజీ మార్గమే రాజ మార్గం

-హైకోర్టు జడ్జి పి.మాధవి దేవి



16లో...

# త్రివర్ణ శోభితం

వివరాలు లోపలి పేజీల్లో..







### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరంగా ర్యాలీలు

### పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఆయా జిల్లాల కలెక్టర్‌లు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 75వ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం తిరంగా ర్యాలీలు ఘనంగా జరిగాయి. ప్రజలు మూడు రంగుల జెండాతో వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. భారత్ మాతాకీ జై అనే నినాదాలతో గ్రామాలు, పట్టణాలు మార్మోగాయి.

తొర్రూరులో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ములుగు జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్, ఆయా జిల్లాల కలెక్టర్‌లు, పోలీస్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

16వ పేజీలో...

# దారుణం

### పురుగుల మందు తాగి ప్రేమికుల ఆత్మహత్య

మృతులు బానోత్ దీపిక, గుగులోతు రాజు →





**పాలకుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త:** పెళ్లికి పెద్దలు నిరాకరించారని కలత చెందిన ప్రేమికులు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బిక్యానాయక్ పెద్దతండా గ్రామంలో శనివారం జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బిక్యానాయక్ పెద్దతండాకు చెందిన బానోత్ వినోద దేవేందర్‌ల కుమార్తె బానోతు దీపిక(16) అదే గ్రామానికి చెందిన గుగులోతు పాపా టిక్యాల కుమారుడు గుగులోతు రాజు (20) గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని ప్రేమ వ్యవహారం పెద్దలకు తెలుపగా వారు నిరాకరించారు. దీంతో మనస్థాపానికి గురైన ఇరువురు గ్రామశివారులోని పల్లెప్రకృతి వనంలో పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో తీసుకువెళ్లి బాలికకు సైతం పురుగు మందు తాగించాడని తండావాసులు ఆరోపించారు. రాజు కారు డైవర్‌గా పనిచేస్తుండగా దీపిక ఇంటర్మీడియట్ చదువుతుంది. ప్రేమజంట మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. న్యాయం చేయాలని బాలిక కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. పోలీసులు గ్రామస్థులకు సర్ధి చెప్పి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలిక తండ్రి దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

# వామ్మో పులి

2 లో..



### భయాందోళనకు గురౌతున్న ప్రజలు

### జాడ కోసం అటవీ అధికారుల అన్వేషణ

### ఐదు ట్రాఫ్ కెమెరాల ఏర్పాటు

మల్హార్‌రావు, ఆగస్టు 13, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ సమీపంలోని బొగ్గులవాగు సమీపంలో శుక్రవారం పులి అడుగుల ఆనవాళ్లు కనిపించడంతో ఒక్కసారిగా మండల ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. కొయ్యూరు అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి నిర్ధారణ చేశారు. గత నెల రోజుల క్రితం పులి ఆనావాళ్లతో మండల ప్రజలు భయాందోళనకు గురైన విషయం తెలిసిందే. మల్హార్ అటవీ ప్రాంతం నుంచి పులి ఇతర ప్రాంతానికి వెళ్లిపోవచ్చని ఊపిరి

## పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



# కొత్తగూడెంలో ర్యాలీని ప్రారంభించిన మంత్రి

*కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం





వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు చిన్నా, పెద్దా తేడా లేకుండా పాల్గొంటూ విజయవంతం





చేయడం పట్ల రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి అతిథిగా పాల్గొన్నారు. 250 అడుగుల జాతీయ పతాకానిన చేపట్టి రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ర్యాలీ జరిగింది. స్వాతంత్ర్య సమర యోధుల వేషదారణతో చిన్నారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ నెల 16వ తేదీన ఉదయం 11.30 గంటలకు సామూహిక జాతీయ గీతాలాపనలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించాలని చెప్పారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహంగా వజ్రోత్సవర్యాలీ

**- ప్రతిఒక్కరిలో స్ఫూర్తి నింపేలా వజ్రోత్సవాలు**

**- మణుగూరు వజ్రోత్సవర్యాలీలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు13:*

మణుగూరు పట్టణంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల ర్యాలీని శనివారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. మణుగూరు వందపడకల ఆస్పత్రి నుంచి పూలమార్కెట్ సెంటర్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణప్ర పముఖులతో పాటు అన్నివర్గాల ప్రజలతో భారీర్యాలీ నిర్వహించారు. పొడవైన భారీ జాతీయ పతాకంతో విద్యార్థులు, యువత, ప్రజలు ముందుకు సాగగా ఈ ర్యాలీకి విశేషస్పందన లభించింది. తొలుత ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ



జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ప్రభుత్వవిప్ ర్యాలీలో పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యవచ్చి 75సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఈ నెల 22వరకు దేశభక్తి స్ఫూర్తినిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. యావత్‌భారతావని స్వేచ్ఛావాయువులు పీలుస్తూ 75ఏళ్లు గడుస్తున్న శుభసమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా 15రోజుల సంబరాలు దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించడం జరిగిందన్నారు. అందులోభాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వజ్రోత్సవ ర్యాలీని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరిలో స్వాతంత్ర్యస్ఫూర్తి చాటేలా జాతీయ దృక్పథంతో ఎందరో అమరులు చేసిన త్యాగాలు స్మరిస్తూ వజ్రోత్సవాల వేళ పరుగుపెడుతున్నట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ చేసిన పోరును భవిష్యత్‌తరాలు గుర్తుపెట్టుకునేలా గాంధీ చిత్రాన్ని విద్యార్థులకు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, తహశీల్దార్ కె.నాగరాజు, సీఐ ముత్యం రమేష్, ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎస్సైలు పురుషోత్తం, రాజ్‌కుమార్, ఆర్ఐ లీలావతి, శ్రీనివాసరావు, అన్నిపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, విద్యార్థులు, పట్టణప్రముఖులు, స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శివానగర్‌లో 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల ర్యాలీ

**ఖిలావరంగల్, ఆగష్టు 13, ప్రభాతవార్త**

భారత స్వతంత్ర వజ్రోత్సవంలో భాగంగా శనివారం 34వ డివిజన్‌లో ఎమ్మెల్యే క్యాంప్ నుంచి పల్లవి హాస్పటల్ లైన్ శివానగర్ గవర్నమెంట్ మీసేవ ఆఫీస్ వరకు మున్సిపల్ ఉద్యోగులు ఏకశిల వందన స్కూల్ పిల్లలు స్థానికులతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని భారత్ మాత స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను నినదిస్తూ సాగిన ర్యాలీని వాహన దారులు, పాదాచారులు షాపుల యజమానులు విద్యార్థులతో గొంతులు కలిపి జయహో భారత్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి స్కూల్ టీచర్స్ టీఆర్ఎస్ నాయకులు పగడాల సతీష్ , గుమ్మడి దాస్ స్థానికుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీవీ గ్రామంలో వజ్రోత్సవం ర్యాలీ

**భీమదేవరపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త**

మాజీ ప్రధానీ పీవీ స్వగ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పీవీ స్వగ్రామ వంగర గ్రామ సర్పంచ్ ఆలూరి జిత ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు నిర్వహించగా స్థానిక ఎస్సై సూరం మౌనికా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా పీవీ రంగారావు మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిన ులతో పాటు గ్రామయువకులు మహిళలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## 75వ స్వాతంత్ర్య వేడుకల్లో భాంగా ర్యాలీ

**-ఏసీపీ నరేష్ కుమార్**

**మామునూర్, ఆగష్టు 13, ప్రభాతవార్త**

75 ఏళ్ల ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకల్లో భాంగా మామునూర్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో శనివారం 10.30 గంటల సమయంలో మామునూర్ పోలీస్టేషన్ నుంచి ఆర్టీఓ జంక్షర్ వరకు మామునూర్ ఏసీపీ నరేష్ కుమార్ సమక్షంలో స్కూల్ పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామునూర్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎస్సైలు రాజబాబు, రాజేష్ రెడ్డి, కృష్ణవేణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వామ్మో పులి..

(మొదటి పేజీ తరువాయి..)



పీల్చుకున్న ప్రజలకు మళ్లీ పులి అడుగుల జాడతో అటవీ గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా శనివారం అటవీ శాఖ ఇంచార్జ్ రేంజర్ నరేష్ ఆధ్వర్యంలో రుద్రారం సెక్షన్ అధికారి రాొమురయ్య, బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బందితో బొగ్గుల వాగు సమీపంలోని అటవీ ప్రాంతంలో పులి జాడ కోసం విస్రృతంగా అన్వేషణ ప్రారంభించారు. పెద్దపులి జాడను అన్వేషించేందుకు అటవీ సమీపంలో ఐదు ట్రాఫ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈసందర్భంగా ఇంచార్జ్ రేంజర్ నరేష్ మాట్లాడుతూ..పెద్దపులి ఆనావాళ్లు అడవిలో లభ్యమయ్యాయని కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని సూచించారు. వేటగాళ్లు ఉచ్చులు బిగించి పులికి ఎలాంటి హానీ తలపెట్టిన అటవీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జాతీయ విశిష్ట సేవా పురస్కరం అందుకున్న చైల్డ్‌లైన్ ఇంచార్జి

**పర్వతగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

స్ఫూర్తి శిఖరం జాతీయ విశిష్ట సేవా పురస్కరం-2022 చైల్డ్‌లైన్ మండల ఇంచార్జి బానోతు రమేష్‌కు పురస్కారాన్నిరవీందర్ భారతి సెమినార్ హాల్ హైదరాబాద్‌లో తెలంగాణరాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పుడమి సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు చిరుముల బాల్‌రెడ్డి 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు వివిధ రంగాలల్లో నిష్టాతులైననుటువంటి వారిని గుర్తించి సన్మానించారు ఇందులో చైల్డ్‌లైన్ మండల ఇంచార్జి బానోతు రమేష్‌కు పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర సాహితి సంస్కృతిక అకాడమి చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణు గోపాల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, వివిధపార్టీల నాయకులు రమేష్‌ను అభినందించారు.

## యాత్రను దిగ్విజయం చేయాలి

**- బీజేపీ ర్రాష నాయకులు మాదాసు వెంకటేశ**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు13, ప్రభాతవార్త:**

ఈనెల 17నుంచి 21వరకు నియోజకవర్గంలో కొనసాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్ మూడవ విడత ప్రజాసంగ్రామ యాత్రను దిగ్విజయం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మాజీ ఎంపీ, యాత్ర నియోజకవర్గ ఇన్‌చార్జి రవీంద్రనాయక్, కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనేటి మారుతి కిరణ్‌లతో రూట్‌మ్యాప్, తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు గట్టుకృష్ణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి శ్రీను, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్‌కుమార్ పాల్గొన్నారు.

**- మండలస్థాయి సన్నాహక సమావేశం..:**

**బచ్చన్నపేటలో..:**

మండలస్థాయి సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి అధ్యక్షత వహించగా, జనగామ నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ బల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా బండిసంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రను దిగ్విజయం చేయాలని జిల్లాలోజరిగే బూత్‌స్థాయి అధ్యక్షులకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు నగేష్, వెంకటేశ్, నరేందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, వగద్దరాజు, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు నిర్లక్ష్యం చేస్తున్న

# డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

డాక్టర్‌గా విధులు నిర్లక్ష్యం చేస్తున్న ఓ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డాక్టర్.పూర్ణిమ సిబ్బందిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఏరియా సూపరిడెంట్ డా.గోపాల్‌కు వినతిపత్రం అందించారు. శనివారం నర్సంపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 9వ తేదిన హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన గోసు పల్లవి డెలివరి కోసం అడ్మిట్ అయితే 11 తీది నాడు ఉదయం ఏడు గంటలకు బాబు కడుపులోనే చనిపోయినాడు. అయినా ఇవేమి పట్టించుకోని హాస్పిట్ సిబ్బంది చనిపోయిన బాబును కడుపులో నుండి బయటకు తీసి బత్రికున్నాడనే అబద్దాలు చెప్పి అంబెలెన్స్ మాట్లాడి నర్సంపేట నుండి వరంగల్ ఎంజిఎంకు తరళించారు.అక్కడ విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ బాబు చనిపోయాడని నిర్ధారించారు. ఈ విషయం పట్ల డా.పూర్ణిమను పల్లవి తల్లిదండ్రులు నిలదీయగా బాబు కడుపులో మలం మింగారని దీంతో చనిపోయారని చెప్పారు. డాక్టర్ నిర్లక్ష్యం వలనే బాదితురాలు పల్లవికి కడుపుకోత మిగిలిందని డాక్టర్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు కందికట్ల వీరేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోసు పల్లవి భర్త దుర్గా ప్రసాద్, పల్లవి తల్లిదండ్రులు బూర్గుల సైదమ్మ వెంకన్న, బద్దెపూరి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన రేవూరి

నెక్కొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త

నెక్కొ ండ మండల పనికర గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దేసు లక్ష్మన్ కుమారుడి వివాహ వేడుకలకు బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సింగారపు సురేష్, అంబాల గోపాల్, మూసిన మాధవ్, కాసు మల్లికార్జున్‌రెడ్డి ఇతర నాయకులు ఉన్నారు.

# నగరాభివృద్ధిపై ప్రశ్నిస్తేఅరెస్టులా

అండర్ రైల్వే గేట్ ప్రజలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

దీక్షలు చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య

వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్

వరంగల్, ఆగష్టు 13, ప్రభాతవార్త

వరంల్ తూర్పులో నిలిచిన అభివృద్ధి పనులను ప్రారంభించాలని ప్రజాస్వామ్య బద్దంగా నిరసణలు తెలిపితే అరెస్టులు చేయడం సిగ్గుచేటని వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ అన్నారు. అండర్ రైల్వే గేటు ప్రధాన రహదారి కల్వర్టు పనులకోసం రోడ్డును తవ్వి నాలు నెలలుగా వదిలేసిన పనులు వెంనే ప్రారంభించలని తూర్పు బీజేపి శ్రేణుల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిరసన దీక్షలు చేస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషన్ల కోసం పనులు చేపట్టి మధ్యలో నిలిపి వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అదేంటని అడిగితే అరెస్టు చేయడం పికిపంద చర్య అని అన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని తప్పులు చేస్తున్న తూర్పు ఎమ్మెల్యేకు త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులతో అరెస్టు చేయడం ఎమ్మెల్యే ఓటమిని అంగీకరించినట్లేనని అహంకారపు దోరణిని ప్రజలు గమణిస్తున్నారన్నాడు. కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను కాపాడుకోవడం కోసం పోలీసులను పావులుగా వాడుకుంటున్న ఎమ్మెల్యే ప్రజా క్షేత్రంలో దోషిగా నిలబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు,. పోలీసులు అరెస్టు చేసిన వారిలో రత్న సతీష్ షా, బాకం హరిశంకర్, బైరి శ్యాం సుందర్, చిలువేరు రాజేందర్, మాచర్ల రవీందర్ పుప్పాల శ్రీను, మాదాసు రాజు, బన్నా ప్రభాకర్, మాచర్ల చిన్నారావు, పుప్పాల రాజేందర్, సించు కేశవ్, కొంక భాస్కర్ కొత్తపల్లి రాజేష్ తదితరులున్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ శిరీష



నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

రాజీమార్గమే రాజమర్గమని లీగల సర్వీస్ అథారిటీ చైర్మన్ శిరీష అన్నారు.శనివారం జాతీయ లోక్ ఆదాలత్‌లో భాగంగా నర్సంపేట కోర్టులో లోక్ అదాలత్‌ను ఆమె ప్రారంభించారు. రాజీమార్గం అని కక్షిదారులు రాజీ పడదగిన కేసులలో రాజీ పడితే కేసులుకొట్టి వేతస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, లోక్ అదాలత్ మెంబర్స్ మోటూరి రవి, ఠాకూర్ సునీత, న్యాయవాదులు, కొడిదెల సంజయ్‌కుమార్, పుట్టపాక రవి, పోలీసులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి



నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

నర స్ంపేట మున్సిపాలిటి పదవ డివిజన్‌కు చెందిన ఆవుల జానయ్య ఇటీవల మరణించగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాని పదవ డివిజన్ ఇంచార్జి మోటం రవికుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నర్సంపేట నియోకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణిని విస్మరిస్తున్న ర్ట్రాష ప్రభుత్వం



చెన్నారావుపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

గొల్ల కురుమలకు పంపిణి చేసే గొర్రెల పంపిణిని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఆ పార్టీ నాయకులు నూకల కృష్ణ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో గొర్రెల పంపిణి ప్రభుత్వం హడావుడి చేసింది తప్పా అర్హులైన వారందరికి అందలేదన్నారు. మూడేళ్లుగా ఎంతో మంది గొల్ల కురుమలు డీడీలు తీసి ఎదురు చూస్తున్నారన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గొల్ల కురుమల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.ప్రచార ఆర్భాటం తప్పా పేద ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇప్పటికైనా యాదవ కులస్తులు మేల్కొని ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

ఖానాపుం, ఆగస్టు 13, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నేడు మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో గల రైతువేదిక ప్రాంగణంలో ఉదయం 9గంటల నుండి 3గంటల వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు స్విమ్మర్ రాజు పేర్కొన్నారు.

తలసేమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారిరక్తం ఎక్కించుకోవాలి లేదంటే వారు చనిపోయే ప్రమాధం ఉంది. వారిని కాపడడం కోసం అదేవిధంగా వివిధ అత్యవసర సమయంలో రక్తం దొరక్క ఇబ్బంది పడుతున్న వారి కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు 50 కేజీల కంటే ఎక్కువ బరువు కలిగి, ఆరోగ్యంగా ఉన్న యువత స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనవచ్చున్నారు. అదనపు సమాచారం కోసం 9490115105, 9989657309, 8008953098, 9666109108 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

# చెప్పుతో కొడుతానన్న డాక్టర్

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాదితులు

నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బూర్గుల సైదమ్మ తన కూతురు పల్లవికి పాలు వస్తున్నాయ మట్టి పాలురాకుండా మాత్రలు ఇవ్వాలని డ్యూటిలో ఉన్న డాక్టర్ నవతను అడుగగా డాక్టర్ నవత రూల్స్ మాట్లాడుతున్నారేంటి చెప్పుతో కొడుతాన సూచించడంతో బాదితులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం డాక్టర్ నవత ఏరియా ఆసుపత్రిలో డ్యూటిలో ఉండగా సైదమ్మ తన కూతురును ఆసుపత్రికి తీసుకుపోయి డాక్టర్ల నిర్లక్ష్యంతో కడుపులో బిడ్డ చనిపోయిందని తన కూతురు పల్లవికి పాలు వస్తున్నాయని పాలు రాకుండా ఏమైనా మాత్రలు ఇవ్వాలని అడిగింది.దీంతో డాక్టర్ బాగా రూల్స్ మాట్లాడుతున్నారేంటి మీరు ఆరోగ్యం గురించి మాకు తెలుసా మీకు తెలుసా అని దబాయించింది. దీంతో సైదమ్మ ఇప్పటికే కడుపులో కొడుకు చనిపోయిన బాదతో మీము ఉంటే మమ్మల్ని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని, పెషెంట్లతో మాట్లాడేది ఇదేనా అనడంతో మీరు రూల్స్ గురించి నన్ను అడిగే వారా అంటూ ఓ కులం తక్కువ దానా నువ్వేంటే అంటూ డాక్టర్ నవత తన కాలుకు ఉన్న చెప్పును తీసి కొడుతానని బెదిరించడంతో బాదితురాలు డాక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు చట్టం క్రింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆశ్రయించారు.

## దీక్షకుంట్ల గ్రామానికి చెందిన కాసుల సతీష్



నెక్కొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన కాసుల సతీష్ అనే అతని తండ్రి సారయ్య గత 13 రోజుల క్రితం మృతిచెందారు. పురోహితుడి సూచన మేరకు రోజు ఉదయం తెల్లవారు జామున కాసుల సతీష్(32) అదే గ్రామానికి చెందిన మెరుగు ప్రభాకర్ అనే వ్యక్తి ఇంటి వద్ద ఉన్న బావి వద్దకు వెళ్లి స్నానం చేస్తున్న క్రమంలో తెల్లవారుజామున కాపడంతో ప్రమాదవశాత్తు జారి బావిలో పడ్డాడు. సతీష్‌కు ఈత రాకపోవడంతో బావిలో మునిగి మృతి చెందడం జరిగింది. అతని భార్య కాసుల మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం




నల్లబెల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త

44 కార్మిక చట్టాలు, నాలుగు కోడ్‌లుగా మారుస్తూ పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను, కార్పొరేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం ఆ హక్కులను కాలరాస్తుందని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం, విశ్వకర్మ ఐక్య సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నగోవర్ధన్ మాట్లాడుతూ కార్పొరేట్ పెట్టుబడి దారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను, హక్కులను రూపొందిస్తున్నారని కార్మికుల కోడ్‌లను మార్చడంలాంటి పరిణామాల వల్ల భవన నిర్మాణ, ఇతరకార్మికులకు ఇబ్బంది కరంగా మారి వారిఉనికే ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఈ పరిణామాల వల్ల కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందుతున్న ప్రస్తుత సంక్షేమ పథకాలు ప్రశ్నార్ధకంగా మారబోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా సంఘాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ నెల 16న అన్ని సహాయ కార్మిక శాఖ కార్యాలయాల వద్ద నిరసన తెలియజేసే కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వకర్మ ఐక్య సంఘం బాధ్యులు కొత్తపెల్లి రమణాచారి, చంద్రాచారి, గొట్టెముక్కుల సుధాకర్, రాజు, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.




# వజ్రోత్సవ వేడకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పరకాల, ఆగస్టు 13, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని పరకాల పట్టణంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాలతో కలిసి వజ్రోత్సవ ర్యాలీలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని బస్‌డిపో నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీని కొనసాగించారు. అనంతరం ప్రభుత్వ కళాశాల మైదనాంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఉద్దేశించి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి మన దేశ స్ఫూర్తిని చాటాలన్నారు. అనతి కాలంలోనే స్వాతంత్ర్య ఫలాలను స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ 8 ఏండ్లలో తెలంగాణ ప్రజలకు అందించారన్నారు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని దేశం గరి ్వంచే విధంగా సంక్షేమాభివృద్ధిలో ముందంజలో ఉంన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. 70 ఏళ్ల క్రిందట గ్రామాలు ఏ విధంగా ఉనాయో, తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక స్వాతంత్ర్య భారత దేశంలో గ్రామాలు ఏవిధంగా అభివృద్ధి చెందాయో యువత ఆలోచించాలన్నారు. దేశం కోసం పోరాడుతున్న ఆర్మీ జవానుల ఫ్లెక్సీలు గ్రామాలలో ఏర్పాటు చేసి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటి, మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రథమ గ్రాహి యోధుడు

**సురబు చిత్రపటం- విగ్రహ ఆవిష్కరణ**

**రాష్ట్ర ఆగ్రో మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు**



**పరకాల, ఆగస్టు 13, ప్రభాతవార్త**

పరకాల ప్రాంత తొలి స్వతంత్ర్య సమరయోధుడు, ప్రథమ సత్యగ్రహి సురబు చందర్‌రావు చిప్రటాన్ని, విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన సురాజు చందర్‌రావు నాటి నిజాం రజాకార్లపై తిరుగుబాటు చేసిన యోధుడని అన్నారు. నిజాం సంస్థాన దేశంలో విలీనం అయ్యేదాక ఉద్యమంలో తన జీవితాన్నే త్యాగం చేశాడని స్మరించారు. స్వాతంత్రోద్యమ చరిత్ర కలిగిన పరకాలకు మరో జలియన్ వాలాబాగ్ లాంటి ఉదంతంలో నిజాం రజాకార్ల తూటాలకు ఎదురు తిరుగుబాటు దారులు నెలకొరినిగిన సూర్తితో పరకాల ప్రాంతంలో సత్యాగ్రహానికి శ్రీకారం చుట్టిన యోధుడన్నారు. కాగా 75వ వసంతాల స్వాతంత్ర్యంలో తొలుత అమవీరుల మైదానంలో చందర్‌రావు చిత్రపటాన్ని ఈ నెల 15 ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించనున్నట్లు కిషన్‌రావు. అదే విగ్రహాన్ని సైతం అదే మైదానంలో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే నర్సక్కపల్లి గ్రామంలోనూ చందర్‌రావు వి గ్రహాన్ని ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. కాగా ఆ స్వాతంత్ర సమరయోదుడికి, ప్రథమ సత్యగ్రహికి ఇది నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, జడ్పిటిసి కోడెపాక సుమలత, కర్ణాకర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు



**పరకాల, ఆగస్టు 13, ప్రభాతవార్త**

తమ సమస్యలను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి విధుల్లోకి తీసుకునేందుకు సహకరించినందుకు గాను నియోజకవర్గంలోనిపరకాల నడికూడా, ఆత్మకూరు, దామెర గీసుగొండ మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు పరకాల, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి కేసిఆర్ ఫీల్డ్ అసిస్టెంట్ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కోరారు. సీఎం కేసిఆర్ తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని 7000 మందిపైగా ఫీల్డ్ అసిస్టెంట్లకు లబ్ధి చేకూరుతుందని ఎమె ్మల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగాయాత్ర



**పర్వతగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో బిజెవైఎం అధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమం బైక్ ర్యాలీని మండల పార్టీ కార్యాలయం నుండి పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొంటూ కల్లెడ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి బన్న ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు. 75 సంవత్సరాలు పురస్కరించుకొని ప్రతి పౌరుడు దేశ భక్తిని చాలి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెవైఎం అధ్యక్షులు సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మవ్వన్నెల జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేయాలని అన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా చేపట్టిన వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కడియాల శ్రీధర్, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు తాడోజు శ్రావణ్, సుధాకర్, దేవేందర్, వినోద్, నవీన్, యాకయ్య, నర్సయ్య, చంద్రయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో...**

పర్వతగిరి మండల కేంద్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా మహిళలు, విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఉన్నత పాఠశాల నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు డిజె సౌండ్స్‌తో నినాదాలతో కొనసాగింది. ఈ ర్యాలీలో ఎంపిపి, జడ్పి కోఆప్టెడ్ సభ్యులు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు, మార్కెట్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్, ఎంపిడివో, ఏపీవో, ఎంపివో, ఎంఈఓ, ఏఈ, పశువైద్యాధికారి సబ్ ఇన్స్పెక్టర్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు తదితరులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నవీన్ మృతి, నివాళులర్పించిన ఆర్టీసీ సిబ్బంది

**జనగామ టౌన్, ఆగస్టు13, ప్రభాతవార్త:**

జనగామ ఆర్టీసీ డిపో మెకానిక్ విధినిర్వహణలో భాగంగా వరంగల్1 డిపోకు చెందిన బస్సులో సాంకేతిక లోపం ఏర్పడి పెంబర్తి-ఆలేరు మధ్యలో ఆగిపోగా జనగామకు సమాచారం అందించగా దానిని భాగుచేసేందుకు వెళ్లి మరమ్మతు చేస్తున్న సమయంలో వెనుక నుంచి ఇసుకలోడ్‌తో అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టగా బస్సు ముందు భాగాన మరమ్మతు చేస్తున్న దండెబోయిన నవీన్(43) ఆర్టీసీ మెకానికి అక్కడికక్కడే మృతిచెందారు. ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం స్వగృహమైన జనగామ మండలం వడ్లకొండకు తరలించారు. అలాగే సంఘటనలో మరో మెకానికి కాముని నవీన్(37)కు తీవ్రగాయాలు కాగా ఆయనను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు చికిత్సనిమిత్తం తరలించారు. ప్రమాదంలో మృతిచెందిన దండెబోయిన నవీన్ ఆత్మకు శాంతిచేకూరాలని జనగామ డిపో ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్, డిపో ఉద్యోగులు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**-12వ వార్డులో కౌన్సిలర్ బండి రాణి సదానందం**



**పరకాల, ఆగస్టు 13, ప్రభాతవార్త**

ప్రతి ఇంటా పండుగలా జెండా వందన కార్యక్రమం చేపట్టాలని మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి సదానందం పిలుపునిచ్చారు. శనివారం కౌన్సిలర్ ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 75వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వజ్రోత్సవాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. వార్డులోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగఫలం వల్ల స్వాతంత్ర సాధన సాధ్యమైందన్నారు. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడకల సందర్భంగా స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం వల్ల నేటి తరల పిల్లలకు స్వాతత్ర్య పోరాట చరిత్ర తెలియజేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. మహనీయుల చరిత్రను మన పిల్లలకు తెలియజేద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, మార్కెట్ చైర్మన్, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

**పర్వతగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

సేవాభావంతో చేసే రక్తదానం ఆపద సమయంలో మరొకరికి ప్రాణదానంగ నిలుస్తుందని ఎస్ఐ దేవేందర్, ఆర్‌డీఎఫ్ వ ్యవస్థాపకులు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం శ్రీరామకృష్ణ సేవా సమితి ఆర్‌డీవెఫ్ విద్యాసంస్థలు, రక్తదాన సేవా ట్రస్టు హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌డిఎఫ్ వ్యవస్థాకులు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, వైస్‌ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్‌రావు, కార్యదర్శి చిదురాల వేణుగోపాల్, రక్తదాన సేవాట్రస్ట్ బాధ్యులు, రాఘవేంద్రజీ, ఎఎమ్మెస్సీ డైరెక్టర్ పల్లెపాటి శాంతిరతన్‌రావు, జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండి సర్వర్, సముద్రాల మల్లికార్జున్, ఆర్డీఎఫ్ కరస్పాండెంట్, హెడ్మాస్టర్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయునీ ఉపాధా ్యయులు పాల్గొన్నారు.



# స్వతంత్ర భారత ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు తెలియచేయాలి

## రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి జెఎన్ఎస్ వరకు నిర్వహించిన ఫ్రీడం ర్యాలీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు తెలియచేయాలని, అందులో భాగంగానే వజ్రోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 16న సామూహిక స్వతంత్ర జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు అన్ని వర్గాల ప్రజలు వజ్రోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గాంధీజీ ఆశయాలను మనమంతా ఆచరించి ప్రజాస్వామ్యాన్ని పరిణమిల్లేలా చేయాలని, దేశం మొత్తం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమీషనర్ తరుణ్ జోషి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.






# స్వాతంత్రోద్యమ చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలి

## ప్రిన్సిపల్ బన్న ఐలయ్య



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
భారతదేశ స్వాతంత్రోద్యమ చరిత్రను నేటి యువతరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేయూ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. శనివారం భారత స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా కళాశాల భవనంపై జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో త్యాగ ఫలితం దేశ స్వాతంత్రం అని, స్వాతంత్రోద్యమ చరిత్ర నేటి యువతరానికి తెలియదని కాబట్టి చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జాతీయోద్యమం సాగిన ఘట్టాలు నేటి యువతరం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య అనుమంతు, సహాయక రిజిస్ట్రర్ కిష్టయ్య, అధ్యాపకులు ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువకులు దేశభక్తి భావాలను అలమర్చుకోవాలి

## ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు




**శాయంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
గాంధీ ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని శాయంపేట ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండలకేంద్రంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మండలకేంద్రంలో అధికారులతో కలిసి జాతీయజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 1947నుంచి దేశం సాధించిన విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇదో గొప్ప అవకాశం అన్నారు. వేడుకల్లో దేశంకోసం ప్రాణాలు అర్పించిన వారికి త్యాగాలను స్మరించుకందామని, మన యోగుల ఆధ్యాత్మిక ప్రతిభను శాస్త్రవేత్తల బలాన్ని ప్రతిబింబించేలా స్వాతంత్ర్య వేడుకలను ఒక పండుగలా నిర్వహించుకుందామన్నారు.

**మహనీయుల త్యాగాలు యువతకు ఆదర్శం :సర్పంచ్ భూక్యరమేష్**
మండలంలోని సూర్యనాయక్ తండా గ్రామంలో తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలతో జాతీయజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు ఎల్లప్పుడు స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వసూరం , ఏఐటీఎఫ్‌స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగునాయక్, తెరాస ప్రెసిడెంట్ లావుడ్యా రవిందర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ, వార్డుసభ్యులు సదర్లాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించిన గండ్ర జ్యోతి



**శాయంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం శాయంపేట మండలకేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో వరంగల్‌జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి స్థానిక మండల పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీటీసీ, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్,వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

**బచ్చన్నపేట, ఆగస్టు13, ప్రభాతవార్త:**
సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గోపాల్‌నగర్‌లో ఇండ్లులేని నిరుపేదలు కలిసి 174ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ సర్వేనంబర్ 174కు సంబంధించిన ప్రభుత్వ భూమి కొంతమంది ఆక్రమణలో ఉండగా ప్రభుత్వం ఈస్థలం ఎవరికి కాదు ప్రభుత్వ భూమి అని బోర్డుపెట్టారన్నారు. ఇట్టి భూమిలో గోపాల్‌నగర్‌లో ఇండ్లులేని నిరుపేదలను ప్రభుత్వం గుర్తించి వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదలకు ఇండ్లు కట్టివ్వని యెడల సీపీఎం ఆధ్వర్యంలో పేదలకు గుడిసెలు వేసి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గొల్లపల్లి బాపురెడ్డి, గోపాల్‌నగర్‌గ్రామ ప్రజలు కడకంచి బాలరాజు, మల్లయ్య, నర్సింహులు, ఉప్పలయ్య, రాములు పాల్గొన్నారు.

**ప్రజా వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్న బీజేపీ..: దేవరుప్పుల..:**
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజావ్యతిరేక విధానాలు అమలుచేస్తు రాష్ట్రంలో పాదయాత్రల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని సీపీఎంజిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లాలో జరిగే బీజేపీ బండి సంజయ్ పాదయాత్రలో ప్రజాసమస్యలపై ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తిరాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందునాయక్, చుంచు విజేందర్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వీఆర్ఏల దీక్షలు

**లింగాలఘణపురం, ఆగస్టు13, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో ఐలమ్మ విగ్రహం ముందు శనివారం వీఆర్ఏల దీక్షలు ఇరవై రోజులకు చేరుకున్నాయి. ఈ క్రమంలో భాగంగా మహిళా వీఆర్ఏలు మాట్లాడుతూ అధికసంఖ్యలో వీఆర్ఏలు మహిళలు పనిచేస్తున్నందున వెంటనే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పే స్కేల్‌జీవోను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తల్లారాఘవరెడ్డి, ట్రెజరీ అంబాల శ్రీధర్, జేఏసీ కోకన్వీనర్ జగ్గంకృష్ణ, జిల్లా ట్రెజరీ బోడ అనిల్, జేఏసీ నాయకులు బానోతు రాజన్న, మండల అధ్యక్షుడు పాశం యాకయ్య, మహేందర్, అజాముద్దీన్, హమీద్, రాములు, భాగ్య, సంధ్య, కిరణ్, సరిత, శ్రీలత పాల్గొన్నారు.

# బిసి విద్యార్థులకు పూర్తిఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలి

## బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డా॥ తిరునహరి శేషు



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**
ఇంజనీరింగ్‌లో చేరే బిసి విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించాలనే డిమాండుతో కరపత్రాలను శనివారం అంబేద్కర్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డా॥ తిరునహరి శేషు మాట్లాడుతూ ఎంసెట్‌లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బిసి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 35 వేల రూపాయల ఫీజు మాత్రమే చెల్లించడం వల్ల పేద బిసి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఏపి ప్రభుత్వం బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంటు చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ ఆంక్షలు నిబంధనలు పెట్టిందని, దీనివల్ల విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికే కరపత్రాల ఉద్యమాన్ని ప్రారంభించామని, పూర్తిగా ఫీజ్ రియంబర్స్‌మెంట్ చెల్లించే వరకు ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దారబోయిన సతీష్, నూతనకంటి ఆనందం, పల్లెపు సమ్మయ్య, ఐలాపురం వేణుచారి, సోమిరెడ్డి అంజన్ రావు, తెలంగాణ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు వినయ్ చారి, డేనియల్ రాము, అరుణ్ యాదవ్, ఎంబీసీ జాక్ కన్వీనర్ డా॥ పాలడుగుల సురేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు న్యాయం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**
కాజీపేట రైల్వే ఆటో కార్మికులను స్టేషన్ ప్రాంగణంలోకి రానివ్వకుండా బారీ గేట్లు ఏర్పాట్లు చేసి స్టేషన్లోకి రావడానికి రుసుం విధించి ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న వెంటనే శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్లమెంటు సభ్యులు పసునూరి దయాకర్‌ను వెంట పెట్టుకొని రైల్వే అధికారులతో సంప్రదింపులు జరిపి వెంటనే బారీ గేట్లను తొలగించాలని అధికారులను సూచించారు. ఆటో కార్మికుల వద్ద రుసుం వసూలు చేసే ఆలోచనను మానుకోవాలని, ఆదాయం కోసం ప్రత్యామ్నాయ విధానాలను ఆలోచించాలని సూచించారు. అనంతరం ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, పోలీసు సిబ్బంది, ఆటో కార్మికులు, పాల్గొన్నారు.

# ఆంగ్ల విభాగంలో భార్గవికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13, ప్రభాతవార్త:**



కేయూ ఆంగ్ల విభాగ పరిశోధకురాలు కె.భార్గవికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కె.భార్గవి "సురభి డ్రామా: దిస్టేజి క్రాఫ్ట్ ఆఫ్ తెలుగు టూరింగ్ థియేటర్" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.పురుషోత్తం పర్యవేక్షణలో పూర్తిచేశారు. సైదాబాద్, హైదరాబాద్‌కు చెందిన భార్గవిని పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.




# మానవ సేవే మాధవ సేవా

## నల్లబెల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్న రోటరీక్లబ్

## గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

## గార్లపాటి శ్రీనివాస్



**నల్లబెల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

తమకు ఉన్న దాంట్లో ఎదుటి వారికి సేవ చేయడమే మంచి మార్గమని అందుకే నాడు పెద్దలు చెప్పిన మానవ సేవే మాధవ సేవా అనే స్ఫూర్తికి అనుగుణంగా అదరు ముందుకు రావాలని అంకుర రోటరిక్లబ్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీ ఆవరణంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన నల్లబెల్లి గ్రామాన్ని రోటరి క్లబ్ దత్తత తీసుకునే గట్టంలో భాగంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో రోటరి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు యువతకు ప్రోత్సాహం అనే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని అందులో భాగంగా గతంలో దుగ్గొండి మండలం అడవిరంగాపురం గ్రామాన్ని రోటరి క్లబ్ దత్తత తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలగా తీర్చిదిద్దిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, సభ్యులు జక్కుల సుభాష్, ఎంపిటిసి, జన్ను జయరావు, కోఆప్షన్ సభ్యులు నజీమా నన్నెసాహెబ్, అభివృద్ధి కమిటి ఉపాధ్యక్షులు బొడిగె సమ్మయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పురం భద్రీనాద్, సట్ల శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, వార్డు సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన క్లబ్ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొని రోటరి క్లబ్ జల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# మట్టి రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్మశానవాటిక నుండి పాఖాల వాగుకు వెళ్లే రైతులు రోడ్డు వెంట నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని రైతులు సౌకర్యం కొరకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని స్థానిక సర్పంచ్ కుండె మల్లయ్య అడగగా వెంటనే మట్టి పనులను చేపట్టండి అని ఆదేశాలు ఇచ్చారు. తర్వాత సీసీ రోడ్డు మంజూరి చేస్తామని ఎమ్మెల్యే పెద్ది హామి ఇచ్చారు. వారి ఆదేశాల మేరకు మట్టి పనులను, జంగిల్ కటింగ్ పనులను సర్పంచ్ కుండె మల్లయ్య, వైస్ ఎంపిపి కందికృష్ణారెడ్డిలు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్య, జున్నుతుల మహేందర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల సాంబయ్య, వార్డు సభ్యులు రాసమల్ల సతీష్, బండి ఉపేందర్, గడిశాల సురేందర్, శ్రీధర్‌రెడ్డి, చాపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.



# విజయి విశ్వతిరంగా ప్యారా

## భారీ జాతీయ జెండాతో అంబరాన్ని అంటిన సంబరాలు







**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలో భారత స్వాతంత్ర్య 75 సంవత్సరాలు సందర్భంగా నిర్వహించుకునే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు నుండి అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ నిర్వహించి అంబేత్కర్ సెంటర్ వరకు ఘనంగా నినాదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ఆధ్వర్యంలో....

పట్టణంల స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని చైర్ పర్సన్ నాయిని వెకటస్వామి, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్‌వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో జీవరత్నం, తహసీల్దార్ రాంమూర్తి, సిఐ పులి రమేష్‌గౌడ్‌లతో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు కౌన్సిలర్లు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో...

75 వసంతాలు పూర్తి చేసుకున్న దేశస్వాతంత్ర్యం అమృత హోత్సవాల సందర్భంగా పార్టీ నిర్వహిస్తున్న ఘర్‌ఘర్ తిరంగా లో భాగంగా శనివారం ప్రతి బిజెపి నాయకుడు ఉదయం 9గంటల నుండి 10గంటల మధ్య జాతీయ జెండాను గెరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవూరి ప్రకాష్‌రెడ్డితో పాటు పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, జిల్లా నాయకులు పట్టణ బిజెపి నాయకులు వివిధ మోర్చా నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు బూత్ అధ్యక్షులు ఇండ్ల ముందు జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.

### పలు గ్రామాల్లో...

జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా పట్టణంతో పాటు పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటా జెండా పండుగ నిర్వహించారు. లక్నెపెల్లి గ్రామంలో కార్యదర్శి అనిత, సర్పంచ్ రాంబాబుల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి జెండా పంపిణి చేశారు. అదేవిధంగా మహేశ్వరం గ్రామంలో సర్పంచ్ మాడుగుల కవిత నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాజపల్లి, ముగ్ధుంపురం, కమ్మపల్లి, దాసరపల్లి, ఇటుకాలపల్లి తదితర గ్రామాల్లో సైతం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

### నల్లబెల్లిలో....

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో విజయి విశ్వతిరంగా ప్యారా అను నినాదంతో అన్ని వర్గాల ప్రజలు జాతీయ పథకం చేతబూని త్రివర్ణ రంగులతో కూడిన బెలూన్‌లతో అంబరాన్ని అంటే విధంగా ర్యాలీలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, మండల ప్రత్యేకాధికారి, డీటీడీవో జహిరొద్దిన్, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో ఎన్.విజయ్‌కుమార్, ఎస్ఐ నార్లాపురం రాజారాం, వైస్ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

### నెక్కొండలో....

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఫ్రీడమ్‌రన్ ర్యాలీలో సర్పంచ్ యుమన రంజిత్‌రెడ్డి, ఎంపిడివో సుగుణకుమార్, స్పెషల్ ఆఫీసర్ ఉషా, తహసీల్దార్ డీఎస్. వెంకన్న, ఎంపివో రవి, సీఐ హథీరాం, ఎస్ఐ సీమాపర్షిన్, ఎంఇవో రత్నమాల, ఏపీఎం శ్రీనివాస్, సెక్రటరి, సదానందం, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ నుండి అధికారులు విద్యార్థులు జాతీయ జెండా పట్టుకొని గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆకాశంలో బెలూన్‌ను వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు తోకల మంజుల నర్సింహారెడ్డి, కూస సమత రాజు, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, సిఈఓ సూర్యప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, దేవేందర్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, వైనాల రాజు, ఉపసర్పంచ్ బుడుగొండ సతీష్, ఏపీఎం రాజ్‌కుమార్, రవికుమార్ వీరభద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా చలపర్తి గ్రామంలో వజ్రోత్సవాల సందర్భంగా గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముదురకోల శారదకృష్ణ, స్వామిరావుపల్లె గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గడ్డి సుమలత నరేందర్, పంచాయతీ కార్యదర్శి పులి రఘుపతి, మందపల్లి ప్రాథమిక పాఠశాలలో వజ్రోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మొగ్గం మహేందర్, ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో...

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఫ్రీడమ్‌రన్ కార్యక్రమంలో ఎంపిడివో సుమన వాణి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో స్వాతంత్ర్య సమరయోదుల కృషిని వివరించారు. ప్రతి ఒక్కరు ఈ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో 20 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పాటు విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయం నుండి గ్రామపంచాయతీ వరకు ఫ్రీడమ్ ర్యాలీని ఎస్ఐ తోట మహేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దయాకర్, మండల స్పెషల్ ఆఫీసర్ సృజన్‌కుమార్, నోడల్ ఆఫీసర్, ఏవో అనిల్‌కుమార్, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, కసూర్బా గురుకులంలో విద్యార్థులు, ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**నల్లబెల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించడంతో పాటు పిఆర్‌సిని అమలు చేయాలని వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏల సార్వత్రిక సమ్మె శనివారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరానికి ముఖ్య అథులుగా పాల్గొన్న అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్‌లు వీఆర్ఏలకు సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు జరుగుతున్న తరుణంలో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని పలుమార్లు హామి ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు అది అమలు పర్చక పోవడం బాదాకరమన్నారు. వీఆర్ఏలకు పదోన్నతిలో అవకాశం, పేస్కేలును వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో దళితసంఘాల ఆధ్వర్యంలో వీఆర్ఏలకు అండగా ఉద్యమిస్తామన్నారు. అనంతరం వీఆర్ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు క్రీడలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మన్ మేకల రాజు, ప్రధాన కార్యదర్శి దండు ప్రవీణ్, సునిత, వీరన్న, స్వర్ణలత, కల్పన, రాజ్‌కుమార్, రమేష్, రాజేందర్, మిగతా వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో...

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె శనివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 20 రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల మమత రాజు వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు. ఆయన వెంట మాదాసి సాంబయ్య ఈ సమ్మెలో గై నాగరాజు, పాష, పైడి, మురళి, పర్లపల్లి రవీందర్, సారంగం తదితరులు ఉన్నారు.






## సర్వాయి పాపన్న స్ఫూర్తితో ఉద్యమించాలి

### కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు పి.నర్సయ్య గౌడ్

### కేజీకేఎస్ ములుగు జిల్లా కార్యదర్శి జి.రవి గౌడ్

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

బహుజన యద్ధ వీరుడు సర్ధార్ సరా ్వయి పాపన్న 372వ జయంతి ఉత్స వాలను పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్స య్య గౌడ్, జిల్లా కార్యదర్శి గుండబోయిన రవి గౌడ్‌ల ఆధ్వర ్యంలో శనివారం డిఎంఅండ్‌హెచ్‌లో డా. అల్లెం అప్పయ్య చేతుల మీదుగా పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసా ్వమ్య దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహావీరుడు సర్వాయి పాపన్న, ఆగస్టు 18న ఆయన జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని వారు అన్నారు. కాకతీయుల పాలన ముగిసిన 300 ఏళ్ల తర్వాత 1650 నుండి 1670 వరకు బ్రదర్ పాపన్న ప్రస్తానం ఉన్నట్లు తెలుస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గౌడ కులస్తులకు ప్రత్యేక గుర్తింపునివ్వాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిని గౌడ కులస్తులకు గీతన్న బంధును ప్రభుత్వం ప్రకటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు గుండెమీద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వజ్రోత్సవంలో పాల్గొన్న రైస్ మిల్లర్లు

### ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉట్టిపడాలి

### అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉట్టిపడేలా వ్యవహరించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య నేతృత్వంలో ములుగులో జరిగిన వజ్రోత్సవ్ కార్యక్రమంలో గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా రైస్ మిల్లర్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యానర్ ప్రదర్శనతో నినాదాలు చేస్తూ ర్యాలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ మాతృభూమి అనేది మనందరికి జన్మనిచ్చిన తల్లని, ఈ దేశం బ్రిటిష పాలకుల నుండి విముక్తి పొందడానికి ఎంతో మహనీయులు తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. స్వతంత్ర్య భారతావనిలో మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, దేశకోశం మనవంతు కర్తవ్యం నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ వ జ్రోత్సవ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యు వై.వి గణేష్, అసోసి యేషన్ నాయకులు రేపాల సత్యనారాయణ, ఆరె విజెందర్, నల్లబెల్లి దేవెం దర్ రావు, బాదం అనిల్, కొమురవెల్లి హరినాథ్, ఎలగందుల మోహన్, ఎండుగ సుధాకర్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.




## వజ్రోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ

### విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

### సెక్టోరియల్ అధికారి బద్ధం సుదర్శన్ రెడ్డి

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

విద్యారు ్థలు దేశభక్తిని పెంపొందించుకోవాలని, అందుకు ఉపాధ్యాయులు సహకరించాలని సెక్టోరియల్ అధికారి బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర ్యంలో జరిగిన కార్యక్రమంలో స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని వివిధ గురు కులాలు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరై సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది పాల్గొని తమ అమూల్యమైన ప్రాణాలర్పించారని అన్నారు. త్యాగాలతో సాధించుకున్న స్వతంత్ర్య దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, పీఆర్టీయు రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, ఉపాధ్యాయులు ఉప్పునూతుల శంకర్, ఎమ్డీ. హమీద్ పాషా, ఉప్పస్వామి ఆయా స్కూళ్ల వార్డెన్‌లు, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మానవత్వానికి నిదర్శనం మాడ్గుల ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

మానవత్వానికి మారుపేరుగా డిసిసిబి డైరెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య అన్నారు. నర్సా పూర్ సింగిల్ విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్ జన్మదిన వేడుకలు రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కూరేళ్ల రామాచారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేసి మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ నర్సా పూర్ సొసైటీలో మూడు సార్లు ఏకగ్రీవంగా డైరెక్టర్‌గా ఎన్నుకోబడ్డారని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందిస్తుండగా రమేష్ వాటిని నిబద్ధతతో అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో వెళ్తుర్లపల్లి సర్పంచ్ జగనో ్మహన్ రావు, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, సూత్రాల కరుణాకర్, మైనార్టీ మండల అధ్యక్షులు అస్లోం పాషా, సీనియర్ నాయకులు బోడ రాములు, సబ్బాని రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



## జంగాలపల్లిలో విద్యార్థుల ర్యాలీ

### విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

### గ్రామ సర్పంచ్ మసరగాని అనితారాణి

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

విద్యారు ్థల్లో దేశభక్తిని పెంపొందించాలని గ్రామ సర్పంచ్ మసరగాని అనితారాణి అన్నారు. ఆజదీకా అమృత మహోత్సవ్ వేడుకల్లో భాగంగా జంగాలపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరేందర్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్ల కార్డులు చేతపట్టుకొని నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగఫలం, ఎన్నో ఏళ్ల పోరాటం కారణంగా సాధించుకున్న భారతదేశం స్వాతంత్ర్యం స్ఫూర్తితో ప్రతి ఒక్కరు కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ దూపాక సునిత, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ ఎస్. వీరెందర్, ఉపాధ్యాయులు ఆర్. కృష్ణమూర్తి, ఎమ్డీ. హమీద్, డి. సుధాకర్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు పోవాలి

### టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పోమా నాయక్

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

స్వాతంత్ర్య వ జ్రోత్స వాల్లో భాగంగా టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పోరిక పోమా నాయక్ ములుగు మండలంలోని మదనపల్లిలో తన ఇంటిపై జెండాను ఆవిష్కరించి తన దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ జెండాతో పాటు టిఆర్ఎస్ పార్టీ జెండాను సైతం ఇంటిపై ఏర్పాటు చేసి పార్టీపట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర ్భంగా పోమా నాయక్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన అమర వీరులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు వందల ఏళ్ల బ్రిటిష్ పాలనలో భారతదేశ పౌరులు నానా అవస్థలు పడ్డారని, వారు పెట్టిన చిత్రహింసలు, మారణకాండల్లో వేలాది మంది మరణించారని అన్నారు. ప్రభుత ్వం చేపడుతున్న ఆజాదీ కా మహోత్సవ్ లో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## విలేకరిని పరామర్శించిన ముంజాల

*ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :*

పిజియన్ ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ సీనియర్ జర్నలిస్టు మారుపట్ల కుమార్ రాఖీ పండుగ రోజు న కారు ప్రమాదంలో గాయ పడి పరకాలలోని లలిత నర్సింగ్ హోంలో చికిత్స పొందుతుండగా ప్రజా సంఘాల జెఏసి చైర ్మన్ ముం జాల భిక్షపతి శని వారం పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి కారణ మైన కార్ ఓనర్ ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.



## పండ్లు పంపిణి చేసిన అడిషనల్ కలెక్టర్, తహసీల్దార్

**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశం మేరకు ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ములుగు అడిషనల్ కలె క్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్, ములుగు తహ సీల్దార్ సత్యనారాయణ స్వామిలు పండ్లు పంపిణీ చేశారు. కలెక్టర్ ఆధర్య ంలో జరి గిన గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరై కార్యక్రమాన్ని దిగి ్వ జయం చేసిన నేపథ్యంలో విద్యార్థులకు పండ్లు అందజేశారు.





# వందేమాతరం నినాదాలతో మార్మోగిన ములుగు



**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో స్వతంత్ర భారత్ వజ్రోత్సవాలను వైభవోపేతంగా దిగ్విజయం చేయాలని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆజాదీ కా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ ఫ్రీడం ర్యాలిని మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్, ఏఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్‌తో కలిసి ప్రారంభించగా ఈ ర్యాలీ ములుగు కలెక్టరేట్ నుండి ములుగు ఏరియా ఆసుపత్రి ద్వారా ప్రధాన రహదారి ద్వారా బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ కొనసాగగా ప్రధాన కూడలి వద్ద బెలూన్‌లు గాలిలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ జిల్లా లో వజ్రోత్సవ వేడుకలు దిగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి పల్లెలో నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. వజ్రోత్సవ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొనాలని ఆమె తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు వజ్రోత్సవాలలో పాల్గొనాలని ఆమె అన్నారు. ఆగస్టు 16న ఏకాకాలంలో నిర్వహించు జాతీయ గీతాలాపనలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు. 15 రోజులుగా అనేక నూపాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో విద్యార్థులకు గాంధీ సినిమా చూపిస్తున్నామని ఆమె వివరించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ములుగు జిల్లా ఏర్పాటు చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నామని ఆమె తెలిపారు. త్వరలో ములుగు జిల్లా లో ట్రైబల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజి గట్టమ్మ వద్ద సమీకృత కలెక్టరేట్ భవనం నిర్మాణం చేసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్, డీఆర్వో కె. రమాదేవి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, యువజన సర్వీసుల అధికారి వెంకటరమణాచారి, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యూవో ప్రేమలత, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, విద్యాశాఖ మానిటరింగ్ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు, క్రీడాకారులు, యువతీ యువకులు వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల సందర్భంగా భారీ ర్యాలీ

## వజ్రోత్సవ వేడుకలను వైభవోపేతంగా జరుపుకోవాలి

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

### యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...

యువత మంచి ఆశయాలు, లక్ష్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జాకారంలోని వైటిసి లో కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధ్యక్షతన గ్రూప్ 1, గ్రూప్ 2, పోలీస్ కానిస్టేబుల్‌లు, ఎస్సైల శిక్షణ పోటీ పరీక్షల ముగింపు సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పోటీ పరీక్షల్లో అభ్యర్థులు 100 శాతం మార్కులు సాధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కూతాటి రమాదేవి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, శిక్షణ పొందిన యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది ఉత్తమ కార్మికులు వీరే



**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త** భూపాలపల్లి ఏరియా ఉత్తమ కార్మికులను ఎంపిక చేయటం జరిగిందని సింగరేణి అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ వంటి అనేక సంస్థ పరంగా ఎటువంటి ప్రమాద రహిత హాజరు కలిగిన వారిని ఎంపిక చేస్తారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని ఏరియాలో ఉత్తమ కార్మికులుగా ఎంపికైన కుటుంబాలను ఘనంగా సన్మానించటం జరుగుతుందని అన్నారు. కేటికే 1వ గనిలో హెడ్ ఓవర్‌మెన్ మిరపాల నర్సింగరావు, ఎలక్ట్రీషియన్ చపాతి శివప్రసాద్, కేటికే 5లో ఎస్‌డిఎల్ ఆపరేటర్ ఏలుపుల వెంకటేశ్వర్లు, కోల్‌కట్టర్ గండు కృష్ణ, కేటికే 6లో టెండాల్ రాగుల కనకయ్య, లైన్‌మెన్ వర్స కోటయ్య, కేటికే 8లో ఎలక్ట్రీషియన్ షేక్ రహమత్ పాష, సపోర్ట్‌మెన్ మిసరగండ ఓదెలు, కేటికే ఓసీపీ 02లో జనరల్ మజ్దూర్ ఐతు రవీందర్‌రెడ్డి, హెడ్ ఓవర్‌మెన్ సలేంద్ర కుమారస్వామి, కేటికే ఓసీపీ 03లో ఫోర్‌మెన్ బందెల రాజబాబు, జనరల్ మజ్దూర్ సుంకరి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఉత్తమ కార్మికులను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సుభాస్ కాలనీలో జరిగే కార్యక్రమంలో ఏరియా జీఎం మల్లెల సుబ్బారావు ఆయా కుటుంబాలను శాలువా కప్పి సన్మానం చేయనున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## జిల్లా జడ్జి పివిపి లలిత శివజ్యోతి



**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాజీ మార్గమే రాజ మార్గమని ములుగు జిల్లా జడ్జి వివిపి లలిత శివజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కోర్టు ఆవరణలో సుప్రీం కోర్టు ఆదేశానుసారం దేశ వ్యాప్తంగా జరిగిన నేషనల్ లోక్ అదాలత్ లో భాగంగా ములుగులో శనివారం లోక్ అదాలత్ జరిగింది. లోక్ అదాలత్‌లో 12 క్రిమినల్ కేసులు, 8 సివిల్ కేసులు, 4 ప్రీ లిటిగేషన్ కేసులు మొత్తం కలిపి 24 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ కేసులు రాజీ పడటం ద్వారా డబ్బులు, సమయం వృధా కాకుండా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జడ్జి టి. మాధవి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఇంచార్జ్ రాపోలు అనిత, ఏపీపి పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాలుగు చంద్రయ్య, వై.నర్సిరెడ్డి, చక్రవర్తుల వేణుగోపాల చారి, మేకల మహేందర్, రంగోజు బిక్షపతి, బానోతు స్వామి దాస్, సిహెచ్. రాజేందర్, కే. సునిల్ కుమార్, ఎస్సై ఓంకార్ యాదవ్, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణ పుణప్రతిష్ట కార్యక్రమం

**మామునూర్, ఆగష్టు 13, ప్రభాతవార్త**

కడిపికొండ గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పున ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెరాస పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యేఆరూరి రమేష్ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ ప్రసన్న ఆంజనేయ దేవాలయ పున:నిర్మాణానికి తమ సహాయ సహకారం ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి చాటి చెప్పేలా వజ్రోత్సవ వేడుకలు

## గురుకుల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన మంత్రి

## వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై భారీజాతీయ పథక ప్రదర్శన

## ఫ్రీడమ్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి





**రాయపర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త** ప్రపంచానికి చాటిచెప్పేలా 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని గురుకుల పాఠశాల నుండి మండల కేంద్రంలోని బస్టాండ్ వరకు విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీ మానవహారం భారీజాతీయ పతాక ప్రదర్శనలో విద్యార్థులతో కలిసి నడిచారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత ఉద్యమ స్పూర్తిని ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఆనాటి ఉద్యమ నేపథ్యం భావి తరాలకు అర్థం కావాలని అన్నారు. ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని, 16వ తదిన సామూహిక స్వాతంత్ర జాతీయ గీతాలపన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాల ప్రజలు వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. గాంధీజీ ఆశయాలను మనమంతా ఆచరించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిఢవిల్లేలా చేయాలి. మన దేశం మొత్తం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా మనమంతా కృషి చేఆయలని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో విద్యార్థులతో భారీ ర్యాలీ

## పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్, నగర మేయర్

## జాతీయ భావంతో యువత ముందుకు సాగాలి

**పోచమ్మమైదానం, ఆగష్టు 13, ప్రభాతవార్త**
భారతదేశస్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపీ పసునూరి దయాక్ రావు జిల్లా కలెక్టర్ బి.గోపి ఐఏఎస్, నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సుమారు 2000 మందికి పైగా హాజరై జాతీయ జెండాలతో వందేమాతరం నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన భారీ ర్యాలీ మండి బజార్ నుంచి సీకేఎం కళాశాల మైదానం వరకు ర్యాలీని నిర్వహించిన అనంతరం ఎన్‌సీసీ విద్యార్థిని విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించి భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ర్యాలీని విజయవంతంగా పూర్తి చేశారు. ర్యాలీ కోసం వచ్చిన గ్రేటర్ నగరంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఆర్‌పిలు, మహిళ సంఘాలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, యువత, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిదులు, యువకు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా 15 రోజుల పాటు నిర్వహించే సంబరాలను ప్రతి డివిజన్లలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువతీయువకులు దేశభక్తి పెంపొందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా జాతీయ జెండా నియమాలను పాటిస్తూ ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హరిసింగ్, ఏసీపీలు కలకోట గిరికుమార్, సదానందం, నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి సురేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజుయాదవ్, ఆకుతోట రామ తేజస్వీని శిరీష్, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, బస్వరాజు కుమారస్వామి భోగి సువర్ణ సురేష్, బాలినేని సురేష్ పోశాల పద్మ స్వామి గౌడ్, పోలీసు అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి భారతీయుడు గర్వంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు నిర్వహించాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి

**వరంగల్, ఆగష్టు 13, ప్రభాతవార్త**
భారతదేశం గర్వించేలా స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ప్రతి భారతీయుడు నిర్వహించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి పిలుపునిచ్చారు. శనివారం వజ్రోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జివి మహేష్ నాథ్ అధ్యక్షతన వరంగల్ జిల్లా కోర్టు నుంచి కాళోజీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ జెండాను ప్రతి భారతీయుడు గౌరవించాలని వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటిపై మూడు రోజులపాటు జాతీయ జెండా ఎగరవేసి దేశ ఐక్యతనుచాటాలన్నారు. ప్రతి భారతీయ పౌరుడు గర్వంగా జాతీయ జెండా విషయంలో అత్యంత గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారం జెండాలోని కాషాయవర్ణంపైకి వచ్చేలా జెండాలను ఎగరవేయాలన్నారు. వీధులలో ఎగరవేసేటప్పుడు జాతీయ జెండాకు సమానంగా ఎత్తులో గానీ ఏ విధమైన ఇతర జెండాలు ఉండకుండా జాగ్రత్త వహించాలని జాతీయ జెండా మీద ఏవిధమైన వ్రాతలు సంతకాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. జెండాను ఇష్టం వచ్చినట్లు మలవటం నలపడం చేయకుండా జెండాను ఎప్పుడూ నిలువుగానే ఎగరవేయాలని అడ్డదిడ్డంగా కర్రల విద్యుత్ స్థంబాలకు కట్టకూడదని ఉద్దేశపూర్వకంగా జెండాను అగౌరవపర్చడం చట్ట ప్రకారం నేరమని అన్నారు. నగర పౌరులంతా ఈ విషయాలను గుర్తుపెట్టుకొని ఈ జెండా పండుగను బాధ్యతతో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో వరంగల్ హన్మకొండ జిల్లాల కోర్టు న్యాయమూర్తులు వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలుకుర్తి ఆనందమోహన్, జనరల్ సెక్రటరీ గునిగుంటి శ్రీనివాస్ గౌడ్, న్యాయ సేవ అధికా సంస్థ, వరంగల్ మెంబర్ ఈవీ శ్రీనివాస్ గౌడ్, న్యాయసేవ అధికార సంస్థ వరంగల్ మెంబర్ ఈవీ శ్రీనివాస్ రావు, పశుపతి ఈశ్వర్ నాథ్, పబ్లిక్ ప్రాసిడక్యూటర్లు, డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల ఆడబిడ్డల ఆసరాగా కేసీఆర్ ప్రభుత్వం



## ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి

**సంగెం, ఆగష్టు 13, ప్రభాతవార్త**
నిరుపేదల ఆడబిడ్డల పెళ్ళిల్లకు కేసీఆర్ ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని పర్కాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి ద్వారా మంజూరైన 59,6,844 లక్షల రూపాయల చెక్కులను శనివారం ఎమ్మెల్యే తమ నివాసంలో 59 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహోన్నతమైన కళ్యాణలక్ష్మి పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలిచిందని పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కేసీఆర్‌చేపట్టిన సంక్షేమ పథకాల సహాయంతో పేద కుటుంబాల జీవన స్థితి గతులు మారాయాని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీఈగూడ సుదర్శన్ రెడ్డి, సంగెం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పీ.సారంగపాణి మండల రైతు సమితి అధ్యక్షుడు కందకట్ల నరహరీ తహశీల్దార్ రాజేంద్రనాథ్, వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సింహస్వామి సంగెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, సంగెం ఎంపీటీసీ ఎం.మల్లయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన స్వతంత్ర వజ్రోత్సవ సంబరాలు

**ఎల్కతుర్తి, ఆగష్టు 13, ప్రభాతవార్త**
మండలంలోని గోపాల్‌పూర్ కోతుల నడుమ వల్బాపూర్ దామెర గ్రామాల్లో 75 సంవత్సరాల స్వతంత్ర వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గోపాల్‌పూర్ సర్పంచ్ మాసిపెద్ది భ్యాకర్ రావు ఎంపీటీ యశోదేశ్వర్‌రావు సెక్రటరీ శ్రీనివాస్ దామెరలో రవీందర్ రెడ్డి గణపతి కోతుల నడుమ బోయినపల్లి రజిత దేవేందర్ రావు ఎంపీటీసీ చెవుల కొమురయ్య తదితర గ్రామాల్లో 75 సంవత్సరాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.



# వరంగల్ వార్త

# వజ్రోత్సవ వేడుకల్లో భారీ ర్యాలీ

## స్వాతంత్ర సంగ్రామ పోరాట ఫలితమే వజ్రోత్సవ వేడుకలు : జడ్పీ చైర్మన్ సుధీర్



**భీమదేవరపల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త**
స్వతంత్ర భారత వజ్రోత్సవాల భాగంగా భారీ ర్యాలీ అధికారులు ప్రజాప్రతినిధులు నిర్వహించారు. శనివారం ఎంపీడీఓ ఎల్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ ర్యాలీకి జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్ ఎంపీపీ జక్కుల అనితరమేష్ జడ్పీటీసీ వంగ రవి ముఖ్య అతిథిగా హాజరై మండల కేంద్రం నుంచి ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ సాంస్కృతిక కార్యక్రమాలైన కోలాటం దేశభక్తి గీతాలతో అలరిస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఎర్రా ముల్కనూర్ పోలీస్టేషన్ ఎస్సై ప్రవీణ్ కుమార్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముల్కనూర్ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ భీమదేవరపల్లి ఎంపీటీసీ రమ ఆంజనేయులు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వరూప ఎంపీఓ నాగరాజు ఏపీఎం దేవానంద్ మాడుగుల అశోక్ గుడికందుల రాజు మహిళా సంఘాల వీవోలు సీపీలు మహిళలు యువకులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తిలో

మండల కేంద్రంలో ఎంపీపీ మేకల స్వప్న సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఎంపీటీసీ కడారి రాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప సింగిల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు స్థానిక తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి ఎస్సై పరమేశ్ ఎంపీడీఓ తూర్పాటి సునీత, ఎంపీఓ గజ్జల విమల, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి సెక్రటరీ తిరుపతి ఏపీఓ విజయలక్ష్మి మహిళా సంఘాల నాయకులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఒడితల వ్యవస్థాపక అధ్యక్షులుచిట్టి గౌడ్ వినయ్ రాజు విక్రమ్ గౌడ్ అంగన్వాడీ టీచర్లు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసినట్లు వారు తెలిపారు.

# వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలు

## వైభవంగా సాగిన 100 మీటర్ల జెండా ర్యాలీ

**వేలేరు, ఆగష్టు 13, ప్రభాతవార్త**
భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో ఎస్సై కే.నవీన్ కుమార్, ఎంపీడీఓ రవీందర్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఉదయం 100మీటర్ల జెండాతో భారీర్యాలీని విద్యార్థిని విద్యార్థులు, యువత, నాయకులు అధికారులు భారీగా నిర్వహించారు. జరిగిన మండల స్థాయిన వాలీబాలీ క్రీడల్లో ప్రథమ స్థానంలో వేలేరు జట్లు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎర్రబెల్లి గ్రామ జట్టులకు కబడ్డీలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన వేలేరు జట్టులకు ఎమ్మెల్యే డాక్టర్ టీ. రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై మండల స్థాయి ఫ్రీడం కప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు జడ్పీటీసీ చాడ సరిత రెడ్డి, వైస్ ఎంపీపీ సంపత్, సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు పీడీలు ఎస్ శ్యాం సుందర్, టీ.శైలేందర్ సింగ్, పంచాయితీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## అభివృద్ధి నిరంతర ప్రక్రియ

### ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**రఘునాథపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త:**
అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు.శనివారం మండలంలోని ఫతేషాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి సర్పంచ్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పల్లెప్రగతి కార్యక్రమం వినూత్నమైనంది, పల్లెప్రగతి ద్వారా రాష్ట్రంలో ఉన్న 12769గ్రామ పంచాయతీలకు 250కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15నుంచి దరఖాస్తు చేసుకున్న వారందరికి ఆసరా పెన్షన్లు అందించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు, మండల అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్, మద్దపల్లిసునీత, గొరిగెరవి, దొరగొల్ల యాదగిరి, తిప్పారపు మమత, తిపాపరపు రమ్య, తాటికొండ వెంకటేశ్, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## విద్యావ్యసవ్థను భ్రష్టుపట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ.స్టాలిన్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు13, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి సమస్యలుపట్టించుకోకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తు అడ్డు అదుపులేకుండా కేంద్రంలోచదువులపై జీఎస్‌టీలు, రాష్ట్రంలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ద్వారా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎ స్టాలిన్ విమర్శించారు. శనివారం స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా కన్వీనర్ చింత జగదీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్టాలిన్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, అందరికి విద్యపేరుతో కొనగలిగిన వారికి మాత్రమే విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్పోరేట్ విద్యాసంస్థల కబంధ హస్తాల్లో చేరి విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్తసమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. అందులో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం2020 పేరుతో విద్యాకార్పోరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయీకరణ చేయాలని చూస్తుందని, రాష్ట్రంలో రేషనలైజేషన్ పేరుతో 3750ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాలనిచూస్తున్నారని ఆరోపించారు. కార్పోరేట్ విద్యాసంస్థల కబంధ హస్తాల్లో చిక్కుకున్న ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం విద్యారంగ సమస్యలపరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లానాయకులు కూరపాటి విజయ్‌కుమార్,తోట రమేష్; జిల్లానాయకులు పస్తం పృథ్వి, మహ్మద్ యూనిస్, ప్రభురాము, పి.జీవన్‌కుమార్, డి.రాము, పి.సుమన్, టి.ఉమేష్ పాల్గొన్నారు.




## ఫ్రీడమ్ ర్యాలీ నినాదాలతో పట్టణం మారుమోగింది

**జనగామ, ఆగస్టు13, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా శనివారం ఉదయం జనగామ పట్టణంలో బస్టాండ్ నుంచి బతుకమ్మ కుంట వరకు చేపట్టిన ఫ్రీడం ర్యాలీని జిల్లా కలెక్టర్ శివలింగయ్య,ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డీసీపీ సీతారాం, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున పాల్గొని ప్రారంభించారు. బతుకమ్మకుంట వద్ద ఫ్రీడమ్ ర్యాలీ సమావేశం ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ స్వాతంత్రంతోనే స్వేచ్ఛను పొందగలిగామని, సాధించిన స్వాతంత్ర ఫలాలను భవిష్యత్‌తరాలకు అందించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే నేడు స్వేచ్ఛను అనుభవిస్తున్నామన్నారు. స్వాతంత్రం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను సైతం అర్పించి త్యాగదనులుగా నిలిచారన్నారు. జాతీయ యావత్తు ఒకటిగా ఉండాలని సాధించిన స్వాతంత్ర ఫలాలను ప్రతీ ఒక్కరు అనుభవించేలా కృషి చేయాలని కోరుకుంటున్నానన్నారు. అంనతరం త్రివర్ణ జాతీయ రంగులతో బెలూన్స్‌లను ఎగురవేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఏసీపీ కృష్ణ, సీఐ శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కౌట్ అండ్ గైడ్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో...:

స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏసీపీ డి.రఘుచందర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ఫ్రీడం ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటితరం పిల్లలకు స్వాతంత్ర్యం అంటే ఏమిటి అనే విషయంపై అవగాహన కల్పించడంకోసమే ఈఫ్రీడం ర్యాలీ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### పాలకుర్తిలో...:

వజ్రోత్సవాలలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు తిరంగ జెండాలతో వెలుగు గురుకుల పాఠశాల కళ్యాశాల కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థులు, విశ్వాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఉన్నతపాఠశాల విద్యార్థులతోపాటు యువకులు, వివిధ సామాజిక వర్గాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, చేతిలో జాతీయజెండా పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు. ఆర్డీవో కృష్ణవేణి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మదార్, మార్కెట్‌కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, ఇమ్మడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### లింగాలఘణపురంలో...:

లింగాలఘణపురం మండలంలో స్థానిక ఎస్ఐ సిహెచ్.రఘుపతి ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మోడల్‌స్కూల్, కస్తూర్బా, జడ్పీపాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో ఫణికిషోర్, స్పెషల్ ఆఫీసర్ లత, సర్పంచ్ విజయ్ మనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, భాగ్యలక్ష్మీ, ఏపీఎం శంకరయ్య, వివిధ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జఫర్‌గడ్‌లో...:

జఫర్‌గడ్ మండలంలోని పలు గ్రామాల్లో భారీ ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. శనివారం ఉదయం జడ్పీ హైస్కూల్ నుంచి ఖమ్మం దర్వాజ వరకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు, యువత కలిసి ఫ్రీడం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బేబిశ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్, ఎస్ఐ మాధవ్‌గౌడ్, డీఆర్‌డీవో పీడీ రాంరెడ్డి, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రఘునాథపల్లిలో...:

75ఏళ్ల స్వతంత్ర వేడుకల్లో భాగంగా వివిధ గ్రామాలతోపాటు శనివారం రఘునాథపల్లి మండలకేంద్రంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో వందమీటర్ల తిరంగు జెండాతో ఫ్రీడం రన్ భారీ ర్యాలీ నిర్వహించి జాతియతను చాటుకున్నారు. ఆర్‌టీసీ బస్టాండ్‌నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు వందమీటర్ల జెండాతో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువకులు ర్యాలీగాతరలివెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొని మాట్లాడుతూ మహనీయుల త్యాగదనులను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి.అన్వర్, ఏసీపీ రఘుచందర్, రూరల్‌సీఐ వి.వినయ్‌కుమార్, ఎస్ఐ ఎన్.వీరేందర్, ఎంపీడీవో ఎండి.హాషీం, పోకల శివకుమార్, వారాల రమేష్, ముసిపట్ల విజయ్, నామాల బుచ్చయ్య, మద్దపల్లిసునీత, మమత, రమ్య, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### బచ్చన్నపేటలో...:

75వ భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా ప్రజల్లో స్వాతంత్ర స్ఫూర్తి రగిలించడంతో జెండా ప్రాముఖ్యత తెలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వేడుకల్లో భాగంగా శనివారం మేధావులు, విద్యార్థులు,యువకులు, మహిళలు వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుంచి కేసీఆర్ చౌరస్తా వరకు తిరంగ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జిల్లాఅగ్రికల్చర్ ఆఫీసర్ వినోద్‌కుమార్, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పీఏసీఎస్‌చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్, అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, ఎంపీడీవోరఘురామకృష్ణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







## ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో 175మీటర్ల భారీ జాతీయ జెండా ప్రదర్శన




**జనగామ కల్చరల్, ఆగస్టు13, ప్రభాతవార్త:**
ఆజాద్‌కా అమృత మహోత్సవం సందర్భంగా రెండువేల మంది విద్యార్థులతో 175మీటర్ల భారీ జాతీయజెండా ప్రదర్శనను స్థానిక జనగామ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత మహోత్సవం సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ నాయకులు కేవీఎల్ఎన్.రెడ్డి రాజు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సంతోష్, జనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ 75స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఆజాద్‌కా అమృత మహోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా 175మీటర్ల భారీ జాతీయ జెండాను రెండువేల మంది విద్యార్థులతో కార్యక్రమాన్ని రైల్వేస్టేషన్ నుంచి ఏకశిల డిగ్రీ కళాశాల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హృతిక్,అభి, మనోజ్, నితిన్, కార్తిక్, ఉమేష్, ప్రదీప్, వంశీ, అరుణ్, నరేష్, రమేష్, సందీప్, కార్తిక్ పాల్గొన్నారు.

## ఆజాది గౌరవపాదయాత్రకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్‌నాయకులు

**బచ్చన్నపేట, ఆగస్టు13, ప్రభాతవార్త:**
జనగామ నుంచి ఆజాది గౌరవ పాదయాత్రగా వచ్చిన నాయకులకు తమ్మడపల్లి లో ఘనస్వాగతం పలికారు.

ఈసందర్భంగా బచ్చన్నపేటలోని అంబేద్కర్ విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, ఎంపీటీసీ అల్వాల రాధ ఎల్లయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, చెరుకురి శ్రీనివాస్, గట్టు మంజుల, మల్లేశ్, పాటి మహిపాల్‌రెడ్డి, దాచెపల్లి నర్సింగరావు, రాజయ్య, రమేష్,నారాయణరెడ్డి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేందుకే వజ్రోత్సవ వేడుకలు..

## జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్... ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ ర్యాలీలు




**కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త**

యువతరానికి, రాబోయే భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తి గురించి, పోరాడిన యోధుల త్యాగాల గురించి తెలియజేయడానికి వజ్రోత్సవ వేడుకలను ముఖ్యమంత్రి కేసిఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ తెలిపారు. శనివారం సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా కాటారం మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం నుంచి నిర్వహించిన మానవహారంలో జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాలు పట్టుకొని భారత స్వాతంత్ర్య ఉద్యమ నినాదాలు చేశారు. 75హీలియం బెలూన్‌లను గాలిలోకి ఎగిరి వేశారు. ఈకార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎంపిటీసీ తోట జనార్ధన్, టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, సింగిల్‌విండో ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, యంపిటీసీ రవీందర్ రావు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, చిదినేపల్లి సర్పంచ్ రాజమొగిలి, వార్డు మెంబర్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, ఏపిఓ ఎన్.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, ఫీల్డ్ అసిస్టెంట్లు దొంగిరి రాజేష్, గజ్జెల రాజమణి మరియు 350మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**మల్హార్‌లో..**

మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు కొయ్యూరు, దుబ్బపేట, వల్లెంకుంట తదితర గ్రామాల్లో శనివారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులతో జాతీయ జెండాలు, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించి మూడు రంగుల బెలూన్స్ ఎగుర వేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి విఆర్ఏల నిరసన

## సంఘీభావం తెలిపిన ఎంపిపి సమ్మయ్య

**కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న విఆర్ఏల నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకుంది. విఆర్ఏ తలకిందులుగా శిరస్సు ఆసనం వేసి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేఖంగా నిరసన తెలిపారు. కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య సమ్మె శిభిరంను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గత 20రోజులుగా విఆర్ఏలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. గ్రామాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో నిష్పక్షపాతంగా అందజేసేవారు, వీరు లేనిదే ఏప్రభుత్వ అధికారికూడా గ్రామాలలోకి వెళ్లలేరని అన్నారు. విఆర్ఏల యొక్క విధి 24గంటలుగా ఉంటుందని, ఏప్రభుత్వ ఉద్యోగి పని వేళలు అయినా 8గంటలు ఉంటాయని కానీ విఆర్ఏలు మాత్రం మూగజీవి చనిపోయినా, అనాధ శవం, ప్రభుత్వ ఆస్తులు, భూములు, ఇసుక వరదల నివేదికలు అని ప్రతి పని చేస్తూ మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారన్నారు. కానీ వేతనం మాత్రం రూ.10వేలు మాత్రమేనని ఇప్పుడు ఉన్న ధరలతో కనీస అవసరాలకు సరిపోదన్నారు. కనీస వేతనం 18వేలు ఉండాలని చట్టాలు చెబుతున్నా



వీరితో శ్రమ దోపిడి చేపిచ్చుకుంటూ వారిని చట్టసభ, మీడియా సాక్షిగా హామీలు ప్రకటించి వాటిని అమలుపరుచకుండా మొద్దు నిద్రపోతుందన్నారు. ప్రభుత్వం విఆర్ఏలకు విఆర్ఓ పదోన్నతిని ఇచ్చి విఆర్ఏలను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నియమించి రెవెన్యూ శాఖను పటిష్టం చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం పేద దళిత బహుజన విఆర్ఏల సమస్యలు పరిష్కరించకుండా చోద్యం చూస్తోందన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని విఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో యంపిటీసీలు రవీందర్ రావు, రూప-ఓంసింగ్, డిసిసి ఉపాధ్యక్షుడు సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ యంపిటీసీ అశోక్, నాయకులు లచ్చిరెడ్డి, పోషయ్య, రమేష్, విఆర్ఏల జిల్లా జాక్-కో ఛైర్మన్ బందెల జితేందర్, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య మరియు మండల విఆర్ఏలు పాల్గొన్నారు.

# దేశానికి అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత కాంగ్రెస్‌దే

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

## ఆజాదీకా గౌరవ్ యాత్రలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు

**కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త**

భారతదేశానికి అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. ఏఐసిసి పిలుపు మేరకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ ర్యాలీకి బ్రహ్మరథం పడుతున్నారు. శనివారం మండలంలోని చింతకాని , ఇబ్రహీంపల్లి, అంకుషాపూర్, బయ్యారం గ్రామాల్లో పాదయాత్రను నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా నేడు మండలంలోని గంగారం ఎక్స్ రోడ్ నుండి పాదయాత్రను ప్రారంభించి ధన్వాడ వరకు రావడం జరుగుతుందని, అదేవిధంగా కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో రోడ్ షోను నిర్వహిస్తున్నట్లు ఈకార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరౌతున్నట్లు తెలిపారు. రోడ్ షో అనంతరం భూపాలపల్లికి పాదయాత్ర చేరుకుంటుందని తెలిపారు. కాటారంలో నిర్వహించే రోడ్ షోలో కాటారం, మల్హర్‌రావు, మహముత్తారం, మహదేవపూర్ మరియు పలిమెల మండలాల కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్య ఉద్యమం నాటి నుండి ప్రజా సంక్షేమం వరకు దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలిచిందన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఇప్పటి దేశ ప్రజలకు తామే స్వాతంత్ర్యం తెచ్చామన్నట్లుగా బిజెపి అసత్య ప్రచారాలను ప్రజలపై రుద్దుతుందని, స్వాతంత్ర్యం తెచ్చిన తొలినాల్లలో చేసిన అనేక రంగాల అభివృద్ధి నేటి దేశానికి సురక్షితమైన ఆర్థిక సుస్థిరతను సాధించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఏఒక్కటి కూడా నెరవేర్చ లేకపోయిందన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సిమ్మరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ఎంపిటీస మహేష్ రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, కొట్టె శ్రీహరి, మేడిపల్లి కిరణ్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్హార్‌లో..**

కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు, జెడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి అన్నారు. ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కొయ్యూరు, వల్లెంకుంట, కొండంపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆజాదీకా గౌరవ్ యాత్ర కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం విచ్చన నుండి అనేక మంది కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు చేసిన అభివృద్ధేనని కాంగ్రెస్ పార్టీ త్యాగాన్ని, చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, మత్స్యశాఖ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్‌లు జనగామ స్వరూప-బాపు, శనిగరం రమేష్, ఎంపిటీసీ నాగరాణి, ఉపసర్పంచ్‌లు శనిగల శ్రావణ్, మమత, రాజేశ్వర్ రావు, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# ఘనంగా వజ్రోత్సవ ర్యాలీ...

## ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి ఈ స్వాతంత్ర్యం...

## ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి...



**టేకుమట్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త**

ఎందరో అమరవీరుల ఆత్మబలిదారుల ఫలితమే నేటి ఈ 75వ స్వతంత్ర దినోత్సవం అని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. భారత స్వతంత్ర 75 వజ్రోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి రామకృష్ణాపూర్ (టి) గ్రామం వరకు, టేకుమట్ల ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో వెల్లంపల్లి, గర్మిళ్ళపల్లి గ్రామాల్లో ఘనంగా వజ్యోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయ బృందం, విద్యార్థులచే కొనసాగిన వజ్రోత్సవ ర్యాలీలో అధికారుల ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎస్సై తమాషారెడ్డి, ఎస్సై తమాషారెడ్డి స్థానిక సర్పంచ్ పొలాల సర్వోత్తమ్‌రెడ్డి, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, ఎంపిడివో అనిత, టిఆర్ఎస్ మండల అద్యక్షులు రవి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు సంగీరవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్, వివిధ గ్రామాల సర్పంచుల ఉమేందర్‌రావు, ఉమేందర్‌రావు, మహేష్, పండుగ శ్రీనివాస్, మిట్టపల్లి వనమ్మ, నామని రాజేందర్, చింతలపల్లి, విజయ, నల్లబెల్లి రమా రవీందర్, ఎంపిటిసిలు ఆది సునీతా రఘు, పెరుమాళ్ళ చంద్రకళ, మొగిలి, టేకుమట్ల ఉప సర్పంచ్ నిమ్మల స్వామి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్, స్వప్న పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

# నడికూడలో వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా

**నడికూడ,ప్రభాతవార్త:**

స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ ఏర్పాటుకు ఎనో ్న కష్టాలు పడి సాదించుకున్న స్వాతంత్ర్యోమంలో పాల్గొన్న నాయకులను స్మరించుకుంటూ ఈ 75వ వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.స్వాతంత్ర్యం కోసం అప్పటి నాయకులు పడిన కష్టాలను ఇప్పటి తరానికి తెలియజేయాలన్నారు.ముఖ్యంగా ఇప్పటి జనరేషనన్‌కు 75 సంవత్సరాల క్రితం ఎలా ఉంది ఇపుడు ఎలా ఉందనేది తెలియజేయాల్సిన భాద్యత మనపై ఉందన్నారు.పరకాలలో కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అసువులు బారిన వారు ఎందరో ఉన్నారన్నారు వారిని గుర్తించాల్సిన భాద్యత మనందరి పైన ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో కూడా ప్రశాంతంగా మారాయన్నారు.ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు . ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు,మండల ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పీటిసి కోడెపాక సుమలత,వైస్ ఎంపిపి చందా కుమారస్వామి టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,తహశీల్దార్ మహేందర్, గ్రామాదికారులు,మండలంలోని వివిద గ్రామాల సర్పంచ్‌లు అంగన్వాడి టీచర్లు ఆయాలు నాయకులు సొసైటీ చైర్మన్,డైరెక్టర్‌లు గ్రామస్తులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పోరాటయోదుల కీర్తిని నలుదిశలా చాటాలి



**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**
భారత స్వాతంత్ర్య పోరాటం కోసం పోరాడిన యోదుల కీర్తిని నలుదిశలా చాటాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవం సందర్భంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి స్టేడియం వరకు వజ్రోత్సవ ప్రీడం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు త్రివర్ణ పతాకంను చేతపట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొని జాతీయ సమైక్యత భావాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో ముందు వరసలో ఉన్నదని దేశంలో మన ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత కార్మికులతో జండాలను తయారు చేయించి ప్రతి ఇంటికి ఉచితంగా ఇవ్వటం జరిగిందని అన్నారు. కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయన్నారు. జాతీయ జండాను తయారు చేయించి రాష్ట్రం అంతటా పంపిణీ చేయటం జరిగిందని, ఆరవ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా గాంధీ సినిమాను చూపించటం జరిగిందని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో 3 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా ఆటల పోటీలలో 800 మంది పాల్గొంటారని అన్నారు. ఈనెల 8వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 22 వరకు కొనసాగించటం జరుగుతుందని, ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, ఎస్పీ సురేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, మున్సిపల్ కమీషనర్ బి శ్రీనివాస్, డిపిఓ ఆశాలత, సిపిఓ సామ్యూల్, హార్టీకల్చర్ ఆఫీసర్ ఎగ్బాల్, జడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొన్నారు.






# జాతియ పతాకాన్ని రెపరెపలాడిద్దాం
## జాతీయ సమైక్యతను దశదిశలా చాటుదాం



**మొగుళ్ళపల్లి, ఆగష్టు13, ప్రభాతవార్త :**
దేశభక్తిని గుండెల్లో నింపుకొని జాతీయ పతాకాన్ని రెపరెపలాడిద్దాం.. జాతీయ సమైక్యతను దశదిశలా చాటుదామని చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్ అన్నారు. 75 సంవత్సారాల స్వాతంత్ర్య వేడుకలను పురష్కరించుకోని, పోలీస్ శాఖ ఆద్వర్యంలో శనివారం మండలంలోని అన్నిగ్రామాలతో పాటు మండల కేంద్రంలో ప్రీడమ్ ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్మించారు. ప్రీడమ్ ర్యాలీకి ముఖ్యఅతిధిగా హజరైన సిఐ మాట్లాడాతూ... దేశ భక్తినిచాటిచెప్పడానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కీర్తించడానికి, స్వాతంత్ర్య పోరాట మహోజ్వల ఘట్టాలను స్మరించుకోవడం ర్యాలీ ముఖ్యఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపిపి యార సుజాత సంజీవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగ రావు, స్దానిక సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు, ఎంపిడివో కృష్ణవేణి, ఆర్ఐ సురెందర్ రెడ్డి, ఎస్ఐ జె.శ్రీదర్, వెటర్ని డాక్టర్ శ్రీరామ్, వైద్యాదికారి డాక్టర్‌సంధ్య, మహత్మ జ్యోతి బా పూలె పాఠశాల వైస్ ప్రిన్స్‌పాల్ రాజేందర్, ఆయా శాఖల అదికారులు, విద్యార్దులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఎన్‌షిడబ్ల్యూప ఉద్యోగి ఎంపిక

**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా నుండి ఉత్తమ ఎన్‌సిడబ్ల్యూప ఉద్యోగిగా మట్ట ఓదెలు ఎంపికయ్యాడు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనికి చెందిన ఓదెలు ఎస్‌డిఎల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుండి జూన్ వరకు ప్రమాద రహిత 138 మస్టర్లు చేశారు. గతంలో ఏరియాలో ఉత్తమ కార్మికుడుగా ఎంపిక కాగా ఈ సారి కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ పంక్షన్‌కు ఎంపికయ్యాడు. సీఎండీ చేతులమీదుగా సన్మానం పొందనున్నాడు.

# 28వ డివిజన్‌లో భారత స్వాతంత్య వజ్రోత్సవ ఫ్రీడమ్ ర్యాలీ

**పోచమ్మమైదానం, ఆగష్టు 13, ప్రభాతవార్త**
28వ డివిజన్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు స్వతంత్ర భాతర రజతోత్సవ ఫ్రీడమ్ ర్యాలీ స్వతంత్ర బారత రజతోత్సవాల్లో భాగంగా 28వ డివిజన్ వరంగల్ హెడ్ పోస్టాఫీస్ నుంచి బట్టల బజార్ పిన్నవారి వీధి వరకు పెద్ద ఎత్తున ర్యాలీనిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, కార్మికులు స్థానిక నాయకులతో కలిసి ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 75వ స్వాతంత్ర దినోత్సవ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు. ప్రతి ఇంటిపై జాతీయ త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ సమైక్యతను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ముఖ్య నాయకులు కొలిపాక శ్రీనాథ్, రవి చిట్టిమల్ల రమేష్ బాగల్ కళ్యాణ్, కిరణ్, నర్సింహారెడ్డి, శ్రీహరి, బ్రహ్మస్వామి, రాంబాబు, ఆర్పీలు జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాలి

**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**
పట్టణంలోని గణేష్ చౌక్ వద్ద గల చిరు వ్యాపారులకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత 8 ఏళ్ల క్రితం నగర పంచాయతి పాలక వర్గం రోడ్డు పక్కన సైడు కాల్వలు వేయాలనే ఉద్దేశ్యంతో చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించటం జరిగిందని అన్నారు. గత 8 ఏళ్ల నుండి నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసాల శ్రావన్‌కుమార్, సాయి ప్రదీప్‌రెడ్డి, రాకేష్, రమేష్‌చారి పాల్గొన్నారు.



# 20వ రోజుకు చేరిన విఆర్ఏల నిరాహార దీక్షలు



**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**
విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం నాటికి 20వ రోజుకు చేరాయి. కాగా 20వ రోజు రాఖీలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తరాలరమేష్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల రాజు, కల్వల శ్రీనివాస్, పక్కల మొగిలి, పొనగంటి మోహన్‌బాబు, రమేష్, రవి, రాజుకుమార్, సమ్మయ్య, రమేష్, రాజేష్, వరుణ్, శ్రావన్, రజిత, రాజయ్య, సాయిలు, బిక్షపతి, గిరి, సమ్మక్క, శంకరమ్మ పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డీజీ విద్యార్థుల ర్యాలీ



**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**
పట్టణంలోని ఎస్ ఆర్ డీజీ పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం స్వాతంత్ర్య దినోత్సవాల వజ్రోత్సవాలను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేస్తూ, జాతీయ పతాకంను పట్టుకొని పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన నాయకుల వేషదారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్, ఉపాద్యాయులు సౌమ్య, రెహనా, రమాదేవి, మమత, శిరీష, శ్రీవాణి, సంఘవి, కృష్ణచైతన్య, పాషా, సుమన్, క్రాంతికుమార్, మదు, వేణు, లక్ష్మన్, జయకర్, పూర్ణఛందర్, నరేందర్ పాల్గొన్నారు.

# దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పే విదంగా వేడుకలు

**మొగుళ్ళపల్లి, ఆగష్టు13, ప్రభాతవార్త**
దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పే విదంగా 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవాలని వేములపల్లి సర్పంచ్ బెల్లంకోండ మాదవి శ్యామ్ సుందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలోని వాడ, వాడల ప్రీడమ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిధిగా ఎస్ఐ జె.శ్రీదర్, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగ రావు హజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాట స్పూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విదంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. ర్యాలీలో వివిద శాఖల అదికారులు, దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది మహనీయులు దశాబ్దాలుగా పోరాడి దేశ స్వాతంత్రం కోసం వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్రం సాధించి పెట్టారన్నారు. ఈ ర్యాలీలో ప్రజాప్రతినిదులు, యవతి యువకులు, విద్యార్దులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి

**- సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలి**

**- స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో ఎమ్మెల్యే శంకర్ నాయక్**

*ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:*

భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో అమరులైన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని మహా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తొర్రూరు బస్టాండు ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని, ఆనాడు మహనీయులు బ్రిటిషు వారిపై పోరాడి దేశానికి స్వాతంత్రం తీసుకువస్తే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది అమరవీరులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాడి సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలంతా స్వతంత్ర భారత గొప్పతనాన్ని నెమరువేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, ఆర్డీవో కొమురయ్య, మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, తహశీల్దార్ నాగభవాని, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం

**- డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్**

*చిన్నగూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

ఆనాడు ఎందరో మహనీయుల త్యాగఫలితమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దాశరధి సెంటర్ నుండి ప్రధాన వీధులలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయినాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబురాలు జరుపుకునేందుకు మహత్తరమైన కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి వల్లూరి పద్మా వెంకటరెడ్డి, వైస్ ఎంపీపి పిల్లి వీరయ్య, తహశీల్దార్ రామకృష్ణ వరప్రసాద్, ఎంపీడీవో కె. శ్యాంసుందర్, ఎస్సై బి. రవికుమార్, ఆర్ఐ వెంకన్న, నాయకులు డిఎస్ రాంసింగ్, మూల మురళీధర్ రెడ్డి, మన్నెం చెన్నయ్య, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

**జయ్యారంలో**

మండలంలోని జయ్యారం గ్రామంలో భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా సర్పంచ్ చెవుల రాధ ముత్తయ్య, గ్రామ పంచాయితీ అధికారి దాసు ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి దిక్సూచి తెలంగాణ రాష్ట్రం

**- ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్**

*మరిపెడ, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ దేశానికి ఒక దిక్సూచిగా మన రాష్ట్రం నిలిచిందని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాలతో ఫ్రీడం ర్యాలీ నిర్వహించి త్రివర్ణ రంగుల బెలూన్లను గాలిలో ఎగురవేశారు. ప్రతి ఒక్కరు జాతీయ సమైక్యతను చాటాలన్నారు. విదేశీ బానిస సంకెళ్లు తెంచుకొని యావత్ భారతావనికి స్వేచ్ఛావాయువును పీలుస్తూ స్వతంత్రంగా ప్రజలు జీవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదారవీందర్, ఓడిసిఎంఎస్ చైర్మన్ కె. మహేందర్ రెడ్డి, ఏ1 కాంట్రాక్టర్ అచ్యుతరావు, నాయకులు వెంకన్న, ప్రజాప్రతినిధులు, యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## దేశభక్తిని పెంపొందించేలా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

*గార్ల, ఆగస్టు13 ప్రభాతవార్త:*

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాల సందర్భంగా శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధి వివిధ గ్రామపంచాయితీ సర్పంచ్‌ల ఆద్వర్యంలో ప్రజాప్రతినిధులు, పోలీస్‌శాఖ, మండలఅధికారులు, వివిధ పార్టిల నాయకులు పాఠశాలల విద్యార్థులు జాతీయజెండాలను చేతభూని పురవీధుల గుండా కాలినడకన స్వతంత్ర భారతదేశం భరతమాతకుజై, వివిధ నినాదాలు చేస్తు వజ్రోత్సవాలు ఉట్టిపడేలా జాతీయతభావం, దేశభక్తిని రెటింపు పెంపొందించేలా ప్రదర్శనలు చేపట్టారు. మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, పోలీస్‌శాఖ, మండల అధికారులు, పార్టిల నాయకులు జాతీయపతాకాలతో ద్విచక్రవాహనాలపై ర్యాలీగా నిర్వహించి, సీతంపేట, ముల్కనూరు పంచాయితీలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విద్యార్థులు, ప్రజలతో ఆయా గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో నెహ్రుసెంటర్‌లో విద్యార్థులతో 75సంవత్సరాల వజ్రోత్సవాలు గుర్తుగా 75ఆకృతిలో ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో విద్యార్థులతో మండలస్థాయి క్రీఢలను నిర్మలహైస్కూల్‌లో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయి క్రీఢలకు ఎంపిక చేయడం జరిగిందని సంబందిత అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సొసైటీచైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ముల్కనూరు సర్పంచ్ వట్టం జానకీరాణి, సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య, చిన్నకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రుక్మిణి, ఎంపిటిసీలు, ఎస్సై బాణోత్‌వెంకన్న, పోలీస్ సిబ్బంది, మండల అధికారులు, వివిధపార్టిల నాయకులు, వైద్యఆరోగ్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువత, ప్రముఖులు, విద్యార్థులు, తదితరులున్నారు.



**మహబూబాబాద్ వార్త**



మహబూబాబాద్, తొర్రూరు

## ర్యాలీలో పాల్గొన్న నాయకులు

*దంతాలపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. మండలంలోని డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు రాంచంద్రునాయక్ నేతృత్వంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం వచ్చిందని దానిలో భాగంగానే నేడు వజ్రోత్సవ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో పంద్రాగస్టు దినాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు నాయక్, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లా రెడ్డి, వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## సెప్టెంబరు 4న రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**

*తొర్రూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి




వచ్చే నెల 4న ఖమ్మంలో జరగబోయే రాష్ట్ర మహాసభను నిర్వహిస్తున్నామని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవిఅన్నారు. శనివారం పట్టణంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదున్నర లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వారి సమస్యల పరిష్కరించేందుకు వచ్చే నెల 4న మహాసభను నిర్వహించనున్నారు. ఈ సభకు హమాలీ కార్మికులందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్, శ్రీరాం పుల్లయ్య, బానోత్ బాలు, మల్లేష్, వెంకన్న, శ్రీహరి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాంస్కృతిక జానపద కళాకారులతో ప్రదర్శన

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా నేడు సాయంత్రం 5:30 జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్‌లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కళాకారులతో ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలు, పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# ఘనంగా స్వతంత్ర్య వజ్రోత్సవాలు









**నెల్లికుదురు,ఆగష్టు 13,ప్రభాతవార్త**

స్వతంత్ర్య వజ్రోత్సవాలను పురష్కరించుకుని శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో పోలీస్‌శాఖతోపాటు పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను చేతబట్టి గ్రామంలోని వాడవాడలా జాతీయ గీతాలు ఆలపిస్తూ, ప్లేకార్డులతో భారీ ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిరెడ్డి మాట్లాడుతూ... అడుగడుగునా దేశభక్తి భావన,స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రజల్లో మేల్కొలిపే విధంగా సమున్నత స్థాయిలో అంగరంగ వైభోవంగా ప్రజాప్రతినిధులు, అధికారుల, యువకులతో కలిసి కార్యక్రమం నిర్వహించామన్నారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహాంలో బాగంగా ఈనెల 8నుండి22వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆగష్టు 15న ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రతి ఇంటిపై జెండా కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం భస్టాండ్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ,ఎస్సై పత్తిపాక జితేందర్‌లు మాట్లాడుతూ... భారత దేశానికి స్వాతంత్ర్య తేవడం కోసం ఎందరో మహానీయుల పోరాడిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో ముందుకు సాగాలన్నారు. భారతీయ కీర్తిని నలుదిశలు చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదే విదంగా మండలంలోని అయా గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఆకట్టుకున్న పోలీసుల బైక్ ర్యాలీ : ఎస్సై పత్తిపాక జితేందర్**

భారతీయులైన ప్రతి వ్యక్తిలో దేశభక్తి పెంపొందించుకోవాలని స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ అన్నారు. ఎస్సై జితేందర్ ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ జెండాను చేబూని చేపట్టిన బైక్‌ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య,అర్ఐ యాకుబ్‌పాష, ఏఎస్సై కందునూరి వెంకన్న,ఐకేపి సిసిలు,సంఘాల బాద్యులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో**

**నర్సింహులపేట** : స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో బాగంగా శనివారం మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఎస్సై మంగిలాల్ ఆధ్వర్యంలో మోడల్‌స్కూల్,కస్తూర్బా గాంధీ విద్యాలయం,జిల్లా పరిషత్ పాఠశాలల అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి మువ్వెన్నల జెండాను చేతబూని మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, స్థానిక సర్పంచ్ వేముల రజితరాంరెడ్డి, తహశీల్దార్ విజయకుమార్, అధికారులు, ప్రజాప్రతినిదులు, విద్యార్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో....**

**పెద్దవంగర** : స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఫ్రీడమ్ రన్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పౌరుల ు పెద్దఎత్తున పాల్గొన్నారు. తహశీల్ధార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్రీడమ్ రన్‌ను తహశీల్ధార్ రమేష్ జేండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో భారీసంఖ్యలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు. ప్రజలు పాల్గొన్నారు. పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌ను సర్పంచ్ సుధాగాని యాదలక్ష్మిమనోహర్, ఉప్పరగూడెం గ్రామంలో సర్పంచ్ దుంపల జమునసమ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జునచారి, మురళి, యువకులు ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్నారు. చిట్యాల గ్రామంలో జరిగిన ఫ్రీడమ్ రన్‌లో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, గ్రామ నాయకులు, యువకులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌లో జడ్పీటిసీ శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, ఎంపిటిసి శ్రీనివాస్,మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్, ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి,ఎస్సై రియాజ్ పాషా, వివిధ శాఖల సిబ్బందులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు లింగమూర్తి, సతీష్‌రెడ్డి, నారయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే భారత స్వతంత్రం

### ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు

### ఐనవోలులో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



**ఐనవోలు,ఆగస్టు13,ప్రభాతవార్త**

ఎందరో అమరవీరుల జీవితాల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్రమని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి తెలుగుతల్లి విగ్రహం వరకు ఎంపీపీ మార్నేని మధుమతి ఆధ్వర్యంలో 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా విద్యార్దులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 75 ఏళ్ల త్యాగ ఫలితాల ద్వారా నేడు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. సీఎం ఆదేశాల అనుసారం ఊరురా వజ్రోత్సవ వేడుకలు ర్యాలీలు ఏరా ్పటు చేసుకుంటున్నామన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, పర్వతగిరి సీఐ శ్రీనివాస్,ఎస్సై గుగులోతు వెంకన్న,ఎంపీడీవో వెంకటరమణ,ఎంపీవో రఘుపతిరెడ్డి,స్తానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఎంపీటీసీ కొత్తూరి కల్పన,ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,సూపరిండెంట్ రూపేష్,మండల వైద్యాధికారి శ్రీనివాస్, హెచ్‌ఈవో రాజేంద్ర ప్రసాద్,ఏఎన్‌ఎంలు,సిబ్బంది,వివోఏ సభ్యులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటస్ఫూర్తి ప్రజలందరితో రావాలి

### ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్

**ధర్మసాగర్, ఆగష్టు 13, ప్రభాతవార్త**

స్వాతంత్ర పోరాట స్ఫూర్తి ప్రజలందరిలో రావాలని ధర్మసాగర్ సీఐ ఒంటేరు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ధర్మసాగర్ పోలీస్టేషన్‌నుంచి చర్చి వరకు జాతీయ జెండాలను చేతపట్టి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల పోరాటాలు, త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని స్వాతంత్ర్య వజ్రోత్సవ దీప్తి ప్రతి గడపకు తెలిసేలా చేయడమే వజ్రోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో జరిగిన సమయం, త్యాగాల కొత్త తరానికి తెలియవని, కొత్తతరం వారికి తెలియజేయడం పాత తరం వారికి కర్తవ్యం, విధి అని అన్నారు. దేశ సమైక్యతను దేశ భక్తిని, ప్రజల్లో స్ఫూర్తిని నింపుటకు మనం అందరం కృషి చేయాలని కోరారు. ప్రజలు స్వాతంత్ర్య చైతన్యాన్ని పూరిస్తూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## ఇసారైనా 'అసరా' మోక్షం లభించేనా..?

### మూడేండ్లుగా వృద్ధ, వికలాంగుల నిరీక్షణకు తెరపడేనా..!

### అసరా పెన్షన్ కోస ం ఎదురు చూస్తున్న లబ్దిదారులు

**నర్సింహులపేట,ఆగష్టు 13,ప్రభాతవార్త**

గత మూడెండ్లుగా వితంతు,వృద్ధ,వికలాంగుల ఆసరా పెన్షన్‌కోసం వేయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పెన్షన్‌ను వేలల్లో ఇస్తుండటంతో పెన్షన్ లబ్దిదారులు నెలనెల హాయిగా తమ అవసరాలను తీర్చుకుంటూ పెన్షన్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసిఅర్ తమ పెద్దకొడుగా భావిస్తూ,దీవిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా గత మూడు సంవత్సరాలుగా భర్త చనిపోయిన వారు.57 సంవత్సరాలు నిండిన వారు,వికలాంగులు పలు మార్లు ధరఖాస్తు చేసుకున్నప్పటికి అనేక ఇబ ్బందులకు గురౌతూ,గ్రామాల్లో అధికాకారులు,ప్రజాప్రతినిధులు ఏలాంటి సమావేశాలు నిర్వహించిన మొదటగా పెన్షన్ల వినతిపత్రాలు,పెన్షన్ రావడ ం లేదనే ఆరోపనలు మాత్రం ఎక్కువగా వస్తుండేటివి,కానీ ఇటీవల ముఖ్యమంత్రి కేసిఅర్ పం ద్రాగష్టు నుంచి కొత్తగా రాష్ట్రంలో పెన్షన్లు ఇవ్వనున్నట్టు ప్రకటించడంతో అర్హులైె పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వితంతు,వృద్ధ,వికలాంగుల మోకాళ్ళో అశలు చిగురించి,ఆనందం సంతోషం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.

### అనుమతులు రాగానే పెన్షన్ అందిస్తాం

### : ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి



రాష్ట్రప్రభుత్వం నుండి పెన్షన్‌కు సంబందిచిన అనుమతులు రాగానే ఎంపిక చేయబడిన లబ్దిదారుల అందరికి అందచేస్తామని ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని 22గ్రామ పంచాయతీలకు గాను 398మంది లబ్దిదారులు ధరఖాస్తులు చేసకోవడం జరిగిందన్నారు.

### మూడెండ్లుగా ఎదురి చూస్తున్నాం

### : ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు

పెన్షన్లకు గత మూడు సంవత్సరాలుగా ధరఖాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నామని ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు పలువురు అంటున్నారు. ఈ నెల పంద్రాగష్టు నుండి ముఖ్యమంత్రి కేసిఅర్ పెన్షన్ అందచేస్తామని తెలుపడంతో మాలో సంతోషాన్ని కల్గించింది.

## ఐటీసి ఆద్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు



**నడికూడ,ప్రభాతవార్త:**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఐటిసి కంపనీ వారి ఆద్వర్యంలో నడికూడ మండలంలోని నర్సక్కపల్లి చౌటుపర్తి రైతుల సమక్షంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వవిద గ్రామాల రైతులు ఐటిఇ కంపనీ వారుయ జై జవాన్ జైకిసాన్ నినాదంతో ఎండ్లబండ్లపై త్రివర్ణ పతాకాన్ని కట్టి నర్సక్కపల్లి చౌటుపర్తి నడికూడ గ్రామల్లో ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి కంపటినీ స్పైసెస్ కంపనీ మేనేజర్ అమరేందర్‌రెడ్డి,దామోదర్ గ్రామ సర్పంచ్‌లు,రైతు సంఘం నేతలు పాల్గొన్నారు.

# జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

*కొత్తగూడ, ఆగస్టు 13, ప్రభాతవార్త*

సీపీఎస్(కాంట్రిబూ ్యటరి పెన్షన్ స్కీమ్) జాతీనయ నూతన విద్యా విధానం 2020ని రద్దుచేయాలని టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొత్తగూడ మండల కమిటీసమావేశ మండల అధ్యక్షులు శ్రీరాములు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, పాల్గొని మాట్లాడుతూ ఎస్టీఎఫ్ఐ 12 ఆగస్టు 2000 సంవత్సరంలో ఆవిర్భవించిన 22 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో విద్యారంగ సమస్యలు పరిష్కారానికి అలుపెరగని పోరాటంచేస్తున్నందున కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం 2020 పేద బడుగు బలహీణ వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యా విధంన అందకుండా మూడనమ్మకాలను పెంచే విధంగా, కార్పొరేట్ విద్య అందకుండా మూడనమ్మకాలను పెంచే విధంగా కార్పొరేట్ విద్యను ప్రోత్సహించేలా,శాస్త్రీయ విద్యకు ఒక గొడ్డలి పెట్టుగా ఉన్నదని దీనిలోని లోపాలను సవరించాలని, 2004 నుండి నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు పెను శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసే పద్దతి పాత పెన్షన్ స్కీము పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో సీపీఎస్ రద్దు చేయాలని, ఎన్ఈపీ 2020ని సవరించాలని పోరుడుతున్న ఏకైక సంఘం ఎస్టీఎఫ్ఐ అని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విద్యార్థుల చేయాలని పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణకు సర్వీస్ పర్సన్‌గా నియమించాలని పాఠశాల గ్రాంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏ.మురళికృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి షేక్



## ఊరువాడా ఘనంగా వజ్రోత్సవ ర్యాలీలు

*గూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర్య వ జ్రోత్సవం ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూలు ప్రకారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో శనివారం ఘనంగా ర్యాలీలు నిర్వహించి విజయోత్సవ స్ఫూర్తిని, దేశభక్తిని ప్రదర్శించారు. ఈమేరకు గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ గ్రామపం చాయితి కార్యాలయం నుండి నర్సంపేట రోడ్డులోని మండల పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. జాతీయ జెండాలు, నినాదాలతో కూడి ప్లకార్డులు, త్రివర్ణ బెలూన్లు చేతబూని అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, యువకులు, రాజకీయపార్టీల ప్రతినిధులు పట్టణ ప్రధాన రహదారిపై కదం తొక్కారు. దేశభక్తి గీతాలతో హోరెత్తించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వ జ్రోత్సవ ర్యాలీలు నిర్వహించారు. గూడూరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎస్ఐ సతీష్, ఎమ్మీఓ శ్రీదేవి, ఎపిఎం రవీందర్, ఎంపిఓ ప్రసాదరావు, ఎంపిటిసి కత్తి స్వామి, కార్యదర్శి భీమా, హైసూ ్కల్ హెచ్ఎంలు భిక్షపతి, స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ప్రాధాన్యత గురించి వివరించారు.




## క్రీడోత్సవాలు ప్రారంభించిన అధికారులు

*గూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త*

ఆజాదీకి అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా మండల స్థాయిలో చేపట్టిన క్రీడోత్సవాలను మండలంలోని ఏపూరు గ్రామంలో శనివారం అధికారులు ప్రారంభించారు. ఈనెల 15 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడోత్సవాలను ఏపూరులోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలకు శ్రీకారం చుట్టారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టగ్‌ఆఫ్‌వార్ క్రీడలను ఈ క్రీడ్స్రోత్సవాలలో నిర్వహిస్తునా ్నరు. ఈ సందర్భంగా క్రీడల ప్రారంభ సూచకంగా అధికారులు స్వయంగా సదరు క్రీడలను ఆడి క్రీడాకారులకు స్వాగతం పలికారు. ముందుగా క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసి వేదికపై నుండి అధికారులు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ఆటల్లో పాల్గొనాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, ఎమ్మీఓ శ్రీదేవి, తీగలవేణి కాంప్లెక్స్ హెచ్ఎం భిక్షపతి, ఏపూరు సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్






## పురుగులమందు తాగిన జిపి ఉద్యోగి మృతి

*గూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి శివారు ఇప్పలతండాకు చెందిన జాటోతు దేవేందర్ (25) పరుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో ఎంపిడబ్ల్యుఓగా పని చేస్తున్న దేవేందర్ ఈనెల 12న ఓ పత్తి చేను వద్ద పురుగులమందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు, తండావాసులు వెంటనే దేవేందర్‌ను తొలుత గూడూరు సిహెచ్‌సికి ఆ తర్వాత వరంగల్ ఎంజిఎంకు తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఆయన మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. ఇదిలా ఉండగా దేవేందర్ మృతి చెందింది వాస్తవమేనని, ఆత్మహత్యకు సంబంధించి శనివారం రాత్రి వరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సతీష్ తెలిపారు.

## ఘనంగా స్వతంత్ర భారత ద్విసప్తాహం

*కేసముద్రం, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

స్వతంత్ర భారత ద్విసప్తాహం రోజు వారి నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నుండి మహాత్మా జ్యోతిబాపూలె విగ్రహం వరకు నిర్వహించారు. అనంతరం మువ్వన్నెల జెండాలతో రెపరెపలాడిస్తూ బెలూన్లను గాల్లోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జాతీయ భక్తి గురించి స్వతంత్రం గురించి వివరించారు. అలాగే భారతదేశ స్వతంత్రం గురించి ప్రతి ఒక్కరికి తెలియచేసే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి వోలం చంద్రమోహన్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మహ్మద్ నజీర్, ఎంపీడీవో రోజారాణి, తహశీల్దార్ ఫరీద్, మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ సారు ఇంటికో జాతీయజెండాను ఇచ్చారు అట్లనే మనిషికో మాస్క్ఇవ్వండి

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

కరోనా భూతం బయటి దేశంనుంచి 2020జనవరిలో వచ్చిన కరోనా మెదట్లో బయపెట్టడమేగాక ఒక ఊర్లో ఒకవ్యక్తికి కరోనా వస్తే ఊరంతా వణకడమేగా అ ఊరువదిలి చుట్టాల ఇండ్లకుకూడా పోయి దలదాచుకున్న సంఘటనలు తెలిసిందే మహబూబాబాద్ జిల్లాలో 2020ఎప్రిల్‌లో మొదటికేసునమోదు అయింది.మహబూబాబాద్ మండలం లోని రెడ్డిగూడెం చెందిన వ్యక్తి డిల్లీకి పోయిరాగ అతనికి జిల్లాలో మెదటి కరోనాగా, గుర్తించడంతో అ ఊరుప్రజలేగాదు జిల్లామొత్తం వణికింది నాడు అగ్రామానికి ఎవ్వరూపోకుండా పోలీసుపహారపెట్టినవిషయం విదితమే. అదే గ్రామంలోని ప్రజలు ఇంటినుండి బైటకురాకుండా ప్రభుత్వసిబ్బందియే ఇంటింటికిపోయి కూరగాయలు సరులకుకూడా ఇచ్చిన విషయం విదితమే . చివరికి కొందరు కరోనాతో చనిపోతే ఇంటివాళ్లు కూడా దగ్గరికిపోయి అఖరి చూపుగా కూడా చూడనివిషయం విదితమే చనిపోయిన వాళ్లను ప్రభుత్వ సిబ్బందే తీసుకుని పోయి జెసిబిలతో బొందతొవ్వి అందులో వెయ్యడం అ సమయంలో కూడా కుటుంబసభ్యులు లేకుండానే ఖనం చేశారు.అయితే బారతప్రభుత్వం తీసుకున్న నివారణ ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడమేగాక ప్రతిఒక్కరు మాస్క్‌లు దరించి ఉండటంఇదే సమయంలో ప్రభుత్వం కరోనా నివారణకు ముందస్తుగా వ్యాక్సిన్‌లు వెయ్యడంతో తగ్గుముఖం పటిట్టంది బలహీనమైంది.అయితే అప్పుడప్పుడు తన ఉనికిని చాటుతండటంతో మరల కరోనా తక్కుగానే వ్యాప్తిచెందుతున్నది అందుకే ప్రభుత్వం రెండుయసార్లు వ్యాక్సిన్ వేసుకున్నవారు మరల బూస్టర్‌డోస్ తప్పని సరిగా వేసుకోవాని చెప్పిన విషయంవిదితమే ప్రదానంగా వ్యాక్సిన్‌తో పాటు మాస్క్‌లు దరించడం వల్ల కరోనా దూరమైనందనే బావన ప్రజల్లో బలంగా ఉంది నిజంగా కూడా జిల్లాలో కరోనా లేదనే బావనలో ఉండటమేగాక అలక్షణాలు ఉన్న వాళ్లుకూడా కనపడకపోవడంతో ఇక తగ్గుముఖం పట్టిందని ఇక బయపడాల్సిన పనిలేదని అనుకోవడమేగాక ఎవ్వరూ కూడా మాస్క్‌లు పెట్టుకోకుండా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు పోయిందనుకున్న కరోనా తిరిగి మరల వెంటపడుతున్నది గతంలో లాగా అంతవేగంలేక పోయినా జిల్లాలోరోజుకు 15నుండి 20దాక ఎక్కడో ఒక చోట వ్యాప్తి చెంది నమోదు అవుతున్నాయి .చాలామంది అలక్షణాలు ఉన్నా ప్రభుత్వవైద్యుల వద్దకు రావడంలేదు.దీంతో ప్రజలసమస్యలు తెలుసుకునే క్రమంలో ఇందులో కరోనా లక్షణాలు కూడాఉన్న వాళ్లు అదికారులనుకలిసి వినతిపత్రాలు ఇవ్వండం నేరుగా మాట్లాడంవల్ల అదికారులకు కూడా కరోనా సోకుతున్నది ఇటీవల జిల్లాకలెక్టర్,అడిషనల్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్‌కు కరోనా సోకిన విషయం విదితమే అందుకు ప్రదాన కారణం వచ్చినవాళ్లు మాస్క్‌లేకుండా రావడంవల్ల ఒకకారణమైతే అదికారులు కూడా మాస్క్‌లు లేకుండా ప్రజలతో మాట్లాడం మరోకారణం అయ్యిఉండవచ్చు. అడుగుపట్టిందని అనుకున్నప్పటికి తిరిగి వెంటపడుతున్న కరోనాను దూరంగా ఉంచాలి అంటే ప్రదానంగా ప్రతిఒక్కరు విదిగా మాస్క్‌లు దరించడం ఒక్కటే మన ముందున్న ఏకైక దారి అందరూ మాస్క్‌లు దరిస్తే కరోనా వ్యాప్తిచెంద ్కపోగా కనిపించకుండా పోయ్యేఅవకాశం ఉంటుంది అందుకు పరిష్కారమార్గం మాస్క్‌లే. ఇంకా మాస్క్‌లు ఉపయోగించడంవల్ల దుమ్ముదూళినుండి అంటే పొల్యూషన్‌నుండి బయటపడవచ్చుదీవివల్ల ఊపిరి తిత్తులవ్యాదిరాకుండా మేలుజరుతుంది ఇది నిత్యజీవితంలో ఒకటిగా మారితేనే మంచింది. అయితే ప్రభుత్వం ప్రజలబాగోకులకోసం అనేక సంక్షేమపథకాలను పేరుతో లక్షల కోట్లను కెటాయించి ప్రజలఅభివృద్ధికిపాటుపడుతున్నది.అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం 75సంత్సరాల స్వతంత్రవేడుకలను ఘనంగా జరపడంతోపాటు రోజుకో కార్యక్రమాన్ని అజాదీకా అమృత్ మమక్షత్సశ పేరుతో బారీఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తున్నారు ఇప్పటికే పోలీసులఅద్వర్యంలో ఫ్రీడం 2కెరన్ అదేవిదంగా ప్రతిగ్రామంలో బారీర్యాలీలు నిర్వహింస్తూ దేశభక్తిని చాటుతున్నారు.ఈస్వతంత్రబారత వజ్రోత్సవాలలో బాగంగా ప్రభుత్వమే జాతీయజెండాలను ప్రతి గ్రామపంచాయితీ,మున్సిపాల్టీపరిదిలో ఉన్న ప్రతి ఇంటికి జాతీయజెండాలను పంపడంఅ జెండాలను జిపి సిబ్బంది ఇంటింటికి పోయి అ జెండాలను ఇవ్వడం అ జాతీయజెండాలను తమ ఇంటి ముందు ఇంటిపైన కట్టుకున్నారుదాదాపుగా జెండాలు లేని ఇల్లుకనించడంలేదు .జాతీయజెండాలనుసగర్వంగా ఎగరవేసుకున్నారు. ప్రభుత్వమే జెండాలను సరపరా చేసిన తీరుకు ప్రజలనుండి ప్రశంసలు వచ్చాయి. జెండాలు ఇచ్చిన విదంగానే ప్రతిమనిషికో మాస్క్‌ను కూడా ప్రభుత్వమే అందజేస్తే కరోనా బారిన పడకుండా ప్రజలను కాపాడినవారు అవుతారు.దేశ అర్దిక స్థితిదెబ్బ తినడానికి కరోనా కారణమైనప్పుడు అ మమ్మారిని తరిమే మాస్క్‌లను ప్రభుత్వమే సరఫరాచెయ్యాలని ప్రజలుకోరుతున్నారు. జిల్లాబాగోగులను నిరంతరం పర్యవేక్షించే కలెక్టర్‌చొరవచూపి జిల్లాలోని ప్రతిమనిషికి మాస్క్‌లు అందించేవిదంగా చూడాలని కోరుతున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**-హైకోర్టు జడ్జి పి.మాధవి దేవి**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
రాజీమార్గమే సరైనదని ఆవేశాలు అనర్థాలకు మూలం అని హైకోర్టు జడ్జి పి.మాధవి దేవి అన్నారు. శనివారం జిల్లాకోర్టు ఆవరణలో స్వతంత్ర భారతదేశం వచ్చి 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా జడ్జి అధ్యక్షతన నిర్వహి ంచిన ప్రారంభోత్సవ సభకు జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈసందర్భంగా హైకోర్టు జడ్జి మాట్లాడుతూ కేసులు పరిష్కారం అనేది ఇతిహాసాల్లోనే ఉన్నాయన్నారు. పురాణాలలో సైతం జరిగిన పరిణామాలను స్పష్టంగా తెలియ చేయబడిందని, రాజీకుదరకపోవడం చివరికి జరిగిన పరిణామాలు నేటికి కళ్లకు కట్టి నట్లుగా కనిపిస్తున్నాయన్నారు. వీటిని పరిగణ లోకి తీసుకుని ప్రజలు మార్పుకోరాలని నేటి కక్షిదా రులు రాజీ కుదుర్చుకుంటేనే జీవితాలు బాగు ంటాయని తెలియచేశారు. రాజీపడిన చోట శాంతి సామరస్యం ఏర్పడుతుందని భవిష్యత్‌లో కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ఇంటి సమస్యల కారణంగానే కేసుల దాకా వెళ్లుతున్నారని తద్వారా సమయంతోపాటు డబ్బుకూడా వృధా అవుతున్న సంగతి మనం మరిచిపోతున్నామని గుర్తుచేశారు. 1982లో కేసుల పరిష్కారానికి రాజీ మార్గమే సరైనదని భావించి లోక్ అధాలత్ కార్యక్రమాన్ని రూపొం దించి ప్రవేశపెట్టడం జరిగిందని ఆనాటినుంచి సమస్యలను పరిష్కరించడం జరుగుతున్న దన్నారు. కాలక్రమేణ 1987లో లోక్ అదాలత్ చట్టంగా రూపుదాల్చి 15కోట్ల కేసులు పరిష్కారానికి నోచుకున్నాయని తెలియ చేశారు. వేయి కేసులలో రెండువందల కేసులు నేడు లోక్ అదాలత్ ద్వారా రావడం 20 శాతంగా ఉన్నం దున అధికారులను అభినందించారు. జిల్లా జడ్జి శైలజ మాట్లాడుతూ స్వాతంత్రం సాధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేపిస్తూ గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. 9వేల కేసులలో 285 ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు వరంగల్‌నుంచే ఎక్కువగా కేసులు ఉన్నాయని తెలియచేశారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చిత్రలేఖనం పోటీలను కోర్టు భవనాలను మరమ్మతులు చేపిస్తున్నందున డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహిం చినట్లు తెలియచేశారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జనగామ జిల్లా ఆవిర్భవించడంతో సమస్యలు తగ్గాయని, అభివృద్ధి కూడా వేగవంతమైందన్నారు. జిల్లా కోర్టు భవనాలను నిర్మించేందుకు జనగామ మం డలం శామీర్‌పేటలో ఉన్న చంపక్‌హిల్స్ వద్ద పదిఎకరాల భూమిని కేటాయించడం జరిగి ందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేప డుతున్నామన్నారు. అంతకుముందుగా రోడ్ల భవనాలు అతిథి గృహం వద్ద జిల్లాకు విచ్చేసిన హైకోర్టు జడ్జి పి.మాధవి దేవికి జిల్లా జడ్జి శైలజ, కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం పూల మొక్కలతో పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్‌శాఖ గౌరవ వందనం సమర్పించగా హైకోర్టు జడ్జి స్వీకరిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పృథ్వీరాజ్, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిమ్మ రామ్మోహన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఈ అశోక్, వైస్ ప్రెసిడెంట్ నరేష్‌చంద్ర ఋషి, ఏజీపీ రామ్‌గోపాల్, పి.పి. భిక్షపతి, స్పెషల్ పీపీ స్టీవెన్ పాల్గొన్నారు.




## రైతన్నల శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**తొర్రూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ఆనాడు మహనీయులు చేసిన త్యాగాలకు స్వాతంత్ర్యం సిద్ధించిందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండు వరకు ఫ్రీడం ర్యాలీలో మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట, వాడవాడల రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. భారతదేశ స్వతంత్ర స్ఫూర్తితో ప్రతి ఒక్కరు వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భావితరాలకు నాటి ఉద్యమ స్ఫూర్తిని తెలియచేయాలన్నారు. ఈ నెల 16న సామూహిక స్వతంత్ర జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్, డిఎస్పీ రఘు, ఆర్డీవో రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అరిపిరాలలో ఆయిల్‌ఫామ్ సాగు వలన రైతులకు లాభదాయకం

మండలంలోని అరిపిరాల గ్రామంలో ఆయిల్‌ఫామ్ సాగు వలన రైతులకు లాభదాయకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 సం॥లు ఆయిల్ ఫామ్ వేసి మొక్కలను కాపాడగలిగితే 30 సం॥ల వరకు మన కుటుంబాన్ని జీవనోపాధి కలిపిస్తుందన్నారు. వీటి వలన కోతుల బెడద వలన గాని, జంతువుల బెడద వలన గాని ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్రం సబ్సిడీతో మొక్కలను అందచేస్తుందన్నారు. ప్రభుత్వం మన ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతుందని, 50 ఎకరాలలో లక్ష యాభై మొక్కలను నర్సరీలో ఉంచి రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఉద్యానవన శాఖాధికారి సూర్యనారాయణ, ఆర్డీవో రమేష్, తహశీల్దార్ రాఘవ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎండీ సురేందర్ రెడ్డి, జిఎం సుధాకర్ రావు, ఎంపీడీవో కుమార్, ఎంపీపీ చిన్న అంజయ్య, జెడ్పీటీసి మంగళంపల్లి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కత్తిరాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుమర్తి శాంత, కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 15న నిర్వహించనున్న పంద్రాగస్టు ఏర్పాట్లను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో కలిసి స్టేడియంలో జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ 10:30 ని॥లకు జాతీయ పతాక ఆవిష్కరణ చేయనున్నారన్నారు. వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్ ,ఆర్డీవో కొమురయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు డా॥ టి. సుధాకర్, తనేశ్వర్, ప్రసన్నరాణి, నాగభవాని, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి




**- పాలకుర్తిలో జరిగిన తీజ్‌పండుగలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త:**
గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలో నియోజకవర్గస్థాయి తీజ్ ఉత్సవాలలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో త్వరలో గిరిజనుల కోసం ఒక సామూహిక సాంస్కృతిక భవనాన్ని నిర్మించి ఇస్తామని అందుకు అవసరమైన ఎకరం స్థలాన్ని వెంటనే వెతికి పెట్టాలని మంత్రి దయాకర్‌రావు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గిరిజనుల సంస్కృతి గొప్పదని, దాని పరిరక్షణకు గిరిజనులు నడుం బిగించాలన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రభుత్వమే సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలు నిర్వహిస్తుందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలోనే ప్రజల అన్నిపండుగలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు.

హైదరా బాద్‌లో గిరిజన సంస్కృతి భవనం తరహాలోనే పాలకుర్తిలో ఎకరం స్థలంలో సాంస్కృతిక భవ నాన్ని నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తెల ంగాణ ఆవిర్భవించాకే రాష్ట్రంలో 3146తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీ ఆర్‌ది అన్నారు. గిరిజనుల రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ప్రస్తుతం రిజర్వేషన్ల విషయం కేంద్రం ఆధీనంలో పెండింగ్‌లో ఉందని మంత్రి తెలిపారు. గిరిజనులకు గుర్తింపు, గౌరవం దక్కింది సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వంలోనేనని అన్నారు. కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో అడుగడుగునా తనిఖీలు

**మహబూబాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**



స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు బాంబు స్క్వాడ్ సిబ్బంది అడుగడుగునా తనిఖీలు నిర్వహించారు. ముందుగా రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండుతో పాటు, ఇతర ప్రధాన సెంటర్లలో సోదాలు నిర్వహించి సంఘవిద్రోహక చర్యలకు పాల్పడకుండా, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేందుకు తనిఖీలు చేపట్టటం జరిగిందన్నారు. తనిఖీలు చేసిన బాంబు స్క్వాడ్ బృందం మహేష్, రామయ్య, మురళి, తదితరులు ఉన్నారు.